# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 9 అక్టోబర్ 2023 | 16 పేజీలు


## నేడు భూపాలపల్లిలో కేటీఆర్ పర్యటన



2లో..

- ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు
- పలు అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్సవం
- విజయవంతం చేయాలని ఎంఎల్ఏ పిలుపు

*భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సోమవారం పర్యటించనున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తో పాటు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ పాల్గొననున్నారు. ఇందుకోసం ఘనంగా స్వాగతం పలికేందుకు భూపాలపల్లి ఎంఎల్ఎ..

## రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

2లో..



**- మంత్రి దయాకర్‌రావు**

*పాలకుర్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లరాయని తొర్రూరులో పాలకుర్తి రూరల్ 33/11కేవి సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

## 20 ఏండ్ల కల సాకారం చేసిన.... బీఆర్ఎస్ పార్టీ

- పేదవారి కన్నీటిని తుడిచిన ఎమ్మెల్యే నరేందర్
- నిరుపేదల మొహాల్లో చిరునవ్వులు
- తూర్పులో ప్రతి పేదవాడి ఇంట్లో సంక్షేమ పథకం

16వ పేజీలో...



*పోచమ్మ మైదాన్,అక్టోబర్ 08, ప్రభాతవార్త*

సంక్షేమాలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది..

## పోరాటాలతోనే ఏటూరునాగారం డివిజన్

**ములుగు ఎమ్మెల్యే సీతక్క**

2లో...



*ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*

పోరాటాల ద్వారానే ఏటూరు నాగారం డివిజన్ ఏర్పాటు జరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే..




# నేడు భూపాలపల్లిలో కేటిఆర్ పర్యటన

*భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త*

భూపాల పల్లి నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం పర్యటించ నున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్‌తో పాటు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ పాల్గొననున్నారు. ఇందుకోసం ఘనంగా స్వాగతం పలికేందుకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఏర్పాట్లు చేశారు. కేటిఆర్ పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్, ఎస్పీ భవనాలను ప్రారంభించనున్నారు. దళిత బంధు యూనిట్స్, బీసీ బంధు చెక్ల పంపిణీ, మైనార్టీ బంధు చెక్కుల పంపిణీ, డబుల్ బెడ్ రూంల పంపిణీ కార్యక్రమంతో పాటు మధ్యాహ్నం



బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం కోసం ఏర్పాట్లు చేశారు. మంత్రి కేటిఆర్ ఉదయం హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో భూపాలపల్లికి చేరుకుంటారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 15 ఎకరాల స్థలంలో సమీకృత కలెక్టర్ కార్యాలయ భవనంను రూ. 59.45 కోట్లతో నిర్మించిందని, అందులో 4 లిఫ్టులు, 200 కార్ల పార్కింగ్ సౌకర్యంతో పాటు అన్ని వసతులను కల్పించటం



జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయ ప్రారంభోత్సవంకు మంత్రి కేటిఆర్ వస్తున్న క్రమంలో శిలాఫలకాన్ని ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయాలని, కలెక్టర్ చాంబర్ వద్ద సర్వమత ప్రార్ధనలు జరిగేలా చూడాలని కలెక్టర్ సంబందిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రికి స్వాగతం పలికేందుకు బిఆర్ఎస్, అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు, సమావేశ మంది రంలో ముఖ్య అతిధులతో సమావేశం ఉంటుందని, అనంతరం డబుల్ బెడ్ రూం ప్రారంభోత్సవ కార్యక్రమం తర్వాత బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. కలెక్టరేట్‌లో మధ్యాహ్న భోజనం అనంతరం కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీ



నిర్వహించ నున్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాల యంను మంత్రి కేటిఆర్ ప్రారంభించ నున్నందున ఆదివారం కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలిసి భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంను మంత్రి కేటిఆర్ ప్రారంభించటం కోసం వస్తున్న క్రమంలో ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 45 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయంను మంత్రులు ప్రారంభించటం జరుగుతుందని ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ కరుణాకర్ అధికారులను ఆదేశించారు. బహిరంగ



సభతో పాటు మంత్రుల పర్యటన సందర్భంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సుభాస్‌కాలనీలోని మైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భూపాలపల్లి నియోజక వర్గంలో తెలంగాణ ఐటి, పురపాలక శాఖ మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకాలని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు.

# కష్టాల్లో మేడారం పూజారి కుటుంబం

**-అనారోగ్యానికి గురవుతున్న సమ్మక్క పూజారులు**

**-కుటుంబపోషకుడి మృతితో వీధిన పడిన వైనం**

**-లక్ష్మణ్‌రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**-మహాజాతర ఘట్టం, మినీ మేడారానికి పూజల్లో లక్ష్మణ్‌రావు**

*మేడారం, ప్రభాతవార్త :*

మేడారంలోని సమ్మక్కపూజారి కుటుంబానికి కష్టాలు దరిచేరాయి. సమ్మక్క ప్రధాన పూజారి పూజల్లో కీలక పాత్ర పోషించే సిద్దబోయిన లక్ష్మణ్‌రావు అనారోగ్యానికి గురి కావడం, ఈ క్రమంలోనే జ్వరం రావడం తోడైంది. నాలుగు రోజుల క్రితం మృతిచెందిన విషయం తెలిసిందే. ఇతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరి ఉన్నత చదువుల కోసం ప్రిపేర్



అవుతున్నారు. కూతుర్లు పెరగడంతో పోషణ, చదివించడం కష్టాల్లో పడ్డారు. తండ్రి మృత్యువాత పడడం కుటుంబపోషకుడు మృతిని తట్టుకోలేక తల్లి, పిల్లలు ఆందోళన చెందుతున్నారు. ఒక కూతురు, తల్లి లక్ష్మి విష జ్వరం పాలయ్యారు. ఇటు కుటుంబపోషణ సాగాలి. అటు తండ్రి మృతితో చదువులు ఆగిపో వడంతో తల్లి హృదయం దారం తెగిన గాలిపటం వలనే విలవిలలాడింది. సమ్మక్క లక్ష్మణ్ రావు కుటుంబాన్ని ఆదుకోవాలని సమ్మక్క పూజారులు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజా రులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరు తున్నారు. జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొర్నెబెల్లి శివయ్య, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఆ కుటుంబాన్ని సందర్శించి ఆదుకునేందుకు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పెద్ద మనిషి కుటుంబానికి అండదండలుగా నిలవాలంటున్నారు.

**-పేదరికంలో పెద్దమనిషి కుటుంబం**

సమ్మక్క ప్రధాన పూజారి కుటుంబం పేదరికంతో కొట్టుకొట్టాడుతుంది. లక్ష్మణ్‌రావు దాదా పూర్వీకుల్లోని సమ్మక్క పూజారుల్లో ఐదుగురిలో పెద్దమనిషిగా కీలక పాత్ర పోషించేదని గ్రామస్తులు, పూజారులు అన్నారు. కానీ పేదరికంతో కుటుంబాన్ని నెట్టకొచ్చేది. అందరిలో పెద్ద మనిషి అయినందున అన్ని బాధ్యతలను నిర్వహించేది. మహాజాతర, మినీ జాతరలో పూజా కార్యక్రమాల్లో ముఖ్యంగా నిలబడేది. పేదరికంతో అలమటించేది. పూజారి వాటాధనం వస్తేనే ఆ నాలుగు రోజులు కుటుంబం కళకళలాడేది. ఇప్పుడు కుమారుడు లక్ష్మణ్‌రావు మృతి వలన కష్టంగా మారిందంటున్నారు.

## ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ సంబరాలు

**-బీజేపీ మండల నాయకులు ఆకుల సత్యనారాయణ**

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*

ఏటూరునాగారం డివిజన్ కావాలని గతంలో జాడి రామారావు బీజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు 24గంటల నిరాహార దీక్ష చేసినారని దాని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ బిజెపి మండల నాయకులు ఆకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండల లో సింగారం గ్రామంలో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ..ఏటూరునాగారం అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, అలాగే బస్సు డిపో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మంచాల భద్రయ్య, పోసెట్టి శీను, గడ్డం శ్రీను, అచ్చరాజేందర్, ఆకుల శ్రీకాంత్, గడ్డం విష్ణు, ముట్టని సతీష్, గద్దంరాజు, మంచాల ఆకాష్, మంచాల చక్రి, పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

*పాలకుర్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లరాయని తొర్రూరులో పాలకుర్తి రూరల్ 33/11కెవి సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భవించిన నాడు రాష్ట్రంలో స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,778మెగావాట్లు మాత్రమేనని, సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అద్భుతమైన కృషివల్ల నేడు తెలంగాణ స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం 18,567మెగావాట్లకు పెరిగిందన్నారు. రాష్ట్రంలోని 27.49లక్షల వ్యవసాయ మోటార్లకు 24గంటల ఉచిత సరఫరాను ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్నదని అన్నారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేనివిధంగా అన్నిరంగాలకు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.ఈ సబ్‌స్టేషన్ ద్వారా తొర్రూరు, శాతాపురం, దుబ్బతండాలకు విద్యుత్ అందుతుందని, ఇంత అభివృద్ధి పనులు చేస్తున్నా సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉండాలని, మరోసారి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే ఏటూరునాగారం డివిజన్

*ములుగు ఎమ్మెల్యే సీతక్క*

**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పోరాటాల ద్వారానే ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు జరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. ములుగు ప్రాంత ప్రజల సమ స్యలపై పోరాటాలు చేయ డమే గాక అసెంబ్లీ లో సైతం తన గొంతుక విని పించానని ఆమె పేర్కొన్నారు. గతంలో చేపట్టిన పోరాటాల తోనే ములుగు జిల్లా ఏర్పాటు, మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని సీతక్క తెలిపారు. నిత్యం ప్రజల వెంట ఉంటూ తాను ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని ఆమె పేర్కొన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటుతో అన్ని రకాలుగా వెనుకబడ్డ ఆదివాసీ గిరిజనులతో పాటు ప్రతి ఒక్కరికి సౌలభ్యంగా ఉంటుందని సీతక్క తెలిపారు.



## రెవిన్యూ డివిజన్‌గా ఏటూరునాగారం ప్రకటించడం పట్ల హర్షం

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*

మండల లోని ఆది వారం ఏటూరు నాగారంను రెవెన్యూ డివి జన్‌గా తెలంగాణ ప్రభు త్వం ప్రకటిం చినం దుకు గాను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మ య్య ఆధ్వ ర్యంలో ఏటూరు గ్రామం నుండి కన్నాయి గూడెం మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగుజిల్లా రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని అన్నారు. ములుగుజిల్లాను అభివృద్ధి దిశలో నడిపించేదుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని పార్టీ శ్రేణులకు మండల ప్రజలకు తెలిపారు. అలాగే ములుగు అంసెబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి ములుగుజిల్లాను అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు నర్రెడ్డ అశోక్, ఐలాపూర్ మాజీ సర్పంచ్, మల్లెల లక్ష్మయ్య, గుర్రెవుల గ్రామ అధ్యక్షుడు వాసంపల్లి రాంబాబు, ఏటూర్ సర్పంచ్, సిద్దబోయిన సాగర్, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ, సీనియర్ నాయకుడు పూజారి కిషోర్, మఠం వెంకటేష్, చిన్నికృష్ణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనం నుండి పడి వ్యక్తి మృతి



చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త
ద్విచక్ర వాహనం నుండి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నకుంట తండా వద్ద శనివారం రాత్రి జరిగింది.పోలీసుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి.నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన బండారి పవన్(24) తాపీ మేస్త్రి పనులకు వెళుతుంటాడన్నారు.పని ముగిసిన అనంతరం పరికరం నుండి తన అత్తగారి ఊరైన అమీ నాబాద్‌కు వచ్చాడన్నారు.అక్కడి నుండి తిరిగి అదే రాత్రి పనికరు వెళుతున్నాడన్నారు.ఈ క్రమం లో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి రామన్న కుంట తండా సమీపంలో అదుపుతప్పి వాహనం నుండి కింద పడిపోయాడు అన్నారు. బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు అన్నారు. మృతుడికి భార్య ఒక నెల వయసున్న బాబు ఉన్నాడన్నారు.మృతుడి తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# కామ్రేడ్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి

**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**



వెంకటాపురం(నూగూరు),అక్టోబర్08,ప్రభాతవార్త:
మండల కేంద్రానికి చెందిన దివంగత సిపిఎం నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు 13వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అర్అండ్‌బి అతిథి నివాసం ఆవరణలో ఆదివారం నాడు వర్ధంతి సభ నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి హాజరైయ్యారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎక్కడో పుట్టి ఈప్రాంతానికి వచ్చి సిపిఎం పార్టీలో చెరి అంచెలు అంచెలుగా ఎదిగి రెండుసార్లు మండల కార్యదర్శిగా చేయడంతోపాటు డివిజన్ కమిటి సభ్యుడుగా సేవలు అందించడంతోపాటు ఈప్రాంతంలోని గిరిజనులు,పేదప్రజల కోసం పనిచేసి అనేక సమస్యల పరిష్కరానికి కృషిచేశారు అని మండలంలో పార్టీ ఎదుగుదలకి అయన సేవలు మరువలేనివి అన్నారు అయన ఆశాయాలను ముందుకు తీసుకు వెళ్ళడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు సిపిఎం పార్టీ అంటే బుర్జువాపార్టీల్లా రంగులు మార్చేది కాదని సిద్దాంతాలకోసం పేదప్రజల అకాంక్షలు నెరవర్చడానికి నిరంతరం పనిచేస్తుంది అని ఇటువంటి నాయకులు స్పూర్తితో ప్రతి ఒక్కరు నిబద్దతో పనిచేయాలని పిలువునిచ్చారు ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను,వంకా రాములు,జిల్లాకమిటి సభ్యులు గ్యానం వాసు,గుర్రం పుల్లారావు, ఆదినారయణ, పోశాలు,సత్యం,చిరంజీవి,హర్షవర్ధన్,ఇర్ప శ్రీను,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివారు..

# ప్రభుత్వ ఉద్యోగం సాధించారు

**-మాస్టర్ డిఫెన్స్ అకాడమీ మొదటి సంవత్సరంలోనే విజయ ఢంక**

**-మొదటి సంవత్సరంలోనే 32 విద్యార్థులకు పోలీసు కొలువులు**

**-అభ్యర్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దుతున్న కోచ్ రాథోడ్ ప్రశాంత్**



ఆదిలాబాద్, ప్రభాతవార్త:
చదువుకోవాలన్న తపన కష్టానికోర్చి కృషి చేసే మనస్తత్వం లక్ష్యం చేరుకోవాలన్న పట్టుదల ఉంటే చాలు, జీవితంలో ఏదైనా సాధించవచ్చు. ఒకే డిఫెన్స్‌లో ట్రైనింగ్ అయినా 32 అభ్యర్థులకు పోలీసు కొలువులు రావడంతో పలువురు ఆకోచింగ్ సెంటర్‌పై అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. అది ఎక్కడో కాదు ఆది లాబాద్ జిల్లాలోని మాస్టర్ డిఫెన్స్ అకాడమీలో చైర్మన్, డైరెక్టర్ల చొరవతో కోచ్‌లు రాథోడ్ ప్రశాంత్ మంగళలు ఎంతో చాకచక్యం విద్యార్థులకు అన్ని విధాల కోచింగ్ నేర్పించి అందులో ముఖ్యంగా ప్రశాంత్ కోచ్ ఎంత శ్రమించి ట్రైనింగ్ పీరియడ్ కంటే కొద్ది రోజుల ముందే వాళ్ళ తండ్రి చనిపోయిన ఆబాధను దిగమించుకొని వారి దగ్గర కోచింగ్ చేస్తున్న 80 మంది విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకున్నారు. ప్రతిదీ ఓర్పుతో నేర్పుతో 89లో 32 ఉద్యోగాలు సాధించారు.అందులో ఏఆర్‌గా కోచ్ ప్రశాంత్ కూడా కావడంతో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదిలాబాద్‌లో ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే జిల్లాలోని యువతీయువకులకు పోలీసు శాఖ విడుదల చేసిన ఫలితాలలో 32 మందితో విజయ ఢంక మోగించిన మాస్టర్ డిఫెన్స్ అకాడమీకి ఎంతో మంది ప్రజాప్రతినిధులు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం 32 ఉద్యోగాలు ఎక్సైజ్‌లో 1, ఫైర్‌లో 2, ఆర్మీలో 1, టీఎస్ఎస్పీలో 8, సివిల్‌లో9, ఏఆర్‌లో 11 మొత్తం 32 ఉద్యోగాలు సాధించి ఆదిలాబాద్ జిల్లాలోని ఈ అకాడమీకి ఎంతగానో గుర్తింపు సంతరించుకుంది.

**అందరికీ ప్రభుత్వం ఉద్యోగం సాధించేలా కృషి చేశా..**

**– మాస్టర్ డిఫెన్స్ అకాడమీ కోచ్ రాథోడ్ ప్రశాంత్ (ఏఆర్)**

జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతమైన బజార్‌హత్నూర్ మండలంలోని భూతాయి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన ప్రహ్లద్, అనిత దంపతుల కుమార్ రాథోడ్ ప్రశాంత్. చిన్న వయసు నుంచి కష్టపడుతూ డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో టీపీడీ చేశారు. ప్రస్తుతం మాస్టర్ అకాడమీలో కోచ్‌గా చేస్తూ కష్టపడి కానిస్టేబుల్ పరీక్షా రాసి ఏఆర్‌గా ఉండడంతో పాటు విద్యార్థులందరికీ ఓ గురువుల ముందుండి తన ఉద్యోగం సాధించుకొని తనతో పాటు 31 మంది పోలీసు కొలువులను రాథోడ్ ప్రశాంత్ అందించారు.

## నేరాలు-దారుణాలు

### ఎర్రగడ్డ తండాలో విద్యార్థిని మృతి



చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త
జ్వరంతో గిరిజన విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని అమృతండా గ్రామ పరిధిలోని ఎర్రగడ్డ తండాలో ఆదివారం నెలకొంది.తండాకు చెందిన భూక్య హరి సరోజ దంపతులకు ఒక కూతురు లావణ్య, కుమారుడు నూతన్ ఉన్నారన్నారు.లావణ్య(15) స్థానిక గుడ్ షెఫర్డ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నారు. జ్వరం రావడంతో నర్సంపేట ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారన్నారు. అయినప్పటికీ తగ్గాపోవడంతో వరంగల్‌కు తరలించారు అన్నారు.చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి మృతి చెందింద న్నారు. జ్వరం డెంగ్యూ వ్యాధి లక్షణాలతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఉన్నత చదువులు చదువుతుందని ఆశపడ్డ తల్లి దండ్రులకు కూతురి మృతి దు:ఖాన్ని మిగిల్చింది.తల్లిదండ్రులు బంధువులు రోదనలు మిన్నట్టగా తండాలో విషాదఛాయలు అలము కున్నాయి.తోటి విద్యార్థులు ఉపాధ్యాయ సైతం మృతి విషయాన్ని జీర్ణించుకోలేక కంటతడి పెట్టారు.

### ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి భూమి పూజ



నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త
మండల ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం ఆదివారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజారాం మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ నిధుల నుండి భవన నిర్మాణానికి నిధులు మంజూరి అయినట్లు అందులో భాగంగానే ఆదివారం భూమి పూజ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా, కార్యదర్శి ఎం సాంబయ్య, వివిధ సంఘాల నాయకులు కొత్తపెల్లి కోటిలింగా చారి, బొడిగ సమ్మయ్య, క్యాతం శ్రీనివాస్, పోడేటి ప్రకాశం, పాండవుల రాంబాబు, ఎండి నన్నే సాహెబ్, వైనాల సార మల్లయ్య, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వైస్ చైర్మన్,డైరెక్టర్‌కు ఘన సన్మానం



నల్లబెల్లి, అక్టోబర్ 8, ప్రభాతవార్త
నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నల్లబెల్లి మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన పాలెపు రాజేశ్వర రావుతో పాటు డైరెక్టర్‌గా నరక్కపేట గ్రామానికి చెందిన ముహూర్తాల రామారావులను స్థానిక జడ్పిటిసి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీలు బానోతు సారంగపాణి, కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ ఇన్చార్జులు ఇంగ్లే శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, ప్రతాప్ సింగ్, ఆయా గ్రామాల సర్పంచులు, మీడియా ఇంచార్జ్ గుమ్మడి వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్

-కొత్తపల్లి, ఒడిపిలవంచ గ్రామాల్లో అవగాహన

**కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ అన్నారు. ఆది వారం కాటారం మండలంలోని కొత్తపల్లి, ఒడిప లవంచ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. గుడుంబా, గంజాయి లాంటి నిషేధిత వ్యాపారాలు, వాటి విని యోగానికి పాల్పడిన వారిని గుర్తించడం జరుగు తుందని, అలాంటి నేరపూరితమైన అలవాట్లు కానీ వ్యాపారాలు చేసే వారు మానుకొని సన్మార్గంలో పయనించాలని అన్నారు. వాటి వల్ల ఎంతోమంది జీవితాలు నాశనం అయి వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని అన్నారు. కావున అలాంటి వ్యాపారం, పనులకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. వారి పట్ల పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో నేరాలు, దొంగతనాలు జరుగకుండా ఉండాలంటే ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవా లన్నారు. తద్వారా నేరాలు, దొంగతనాలు తగ్గుముఖం పడుతాయన్నారు. కావున గ్రామం లో సీసీ కెమెరాల ఏర్పాటుకు తమవంతుగా సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటుకు దోహదపడాలన్నారు. అదేవిధంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి వివాదాలకు



పాల్పడవద్దని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను, విద్వేషపూరితమైన సందేశాలను పెట్టి ఇరు వర్గాలను రెచ్చగొట్టె విధంగా చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల నియమావళి అనుసంధనంగా మాత్రమే ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సి ఉంటు ందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అభినవ్‌తో పాటు ట్రైనీ ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, కొత్తపల్లి, ఒడిపిలవంచ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




# సంవత్సరీకం కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల జాయింట్ కలెక్టర్



**కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో కుదుదుల జగ్గయ్య సంవత్సరీకం కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి హజరయ్యారు. జాయింట్ కలెక్టర్ స్వగ్రామమైన గంగారం గ్రామంలో కార్యక్రమానికి హజరవడంతో గ్రామస్థులు, బాల్య స్నేహితులు అందరూ కలుసుకున్నారు.

# నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

-జీఓ నంబర్ 3ని వెంటనే పునరుద్ధరించాలి

-తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్

**మహముత్తారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కేంద్రం తెచ్చిన బిజేపి నూతన అటవీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా జీఓ నెంబర్ 3ని వెంటనే పురుద్ధరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహముత్తారం మండలంలో వారు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో 100%ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించే జీఓ నెం.3ని రద్దు చేసిందని అన్నారు.



జాతీయ నూతన అటవీ చట్టం అమలు జరిగితే పర్యావరణానికి, ఆదివాసులకు తీవ్ర నష్టం చేకూరుతుందని, ఎలాంటి అనుమతులు లేకుండానే 1000హెక్టార్ల వరకు కార్పోరేట్లకు ఈచట్టం అప్పనంగా కట్టబెడుతుందని విమర్శించారు. ఆదివాసీ ప్రాంతంలో పర్యటించాలనుకుంటే ముందు ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీఓ నెంబర్ 3ని అదేవిధంగా నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించిన తర్వాతనే పర్యటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆదివాసీలు అడుగడుగునా అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పోలం చిన్న రాజేందర్, తోట చందన, రాజేశ్వరి, రామినేని శ్రీలత, మల్లక్క, పోలం రాజక్క, జంగ పోసక్క, కండెల లక్ష్మీ, తోట పవన్ తదితరులు ఉన్నారు.

# దామెరకుంట గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

-యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరీ స్వామి యాదవ్

**కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరకుంట సమీప ప్రాంతాలను కలుపుకొని కొత్త మండలంగా ప్రకటించాలని యాదవ సంఘం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరీ స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్‌లను ఏర్పాటు చేస్తున్న సందర్భంలో దామెరకుంట గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటించాలని కోరారు. దామెరకుంట గ్రామం చుట్టూ విలాసాగర్, గంగారం, ధర్మసాగర్, గుమ్మళ్ళపల్లి, జాదరావుపేట, వీరాపూర్, ఒడిపిలవంచ, గుండ్రాత్‌పల్లి, మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ అతి సమీపంలో ఉన్నాయని వీటికి దామరకుంట గ్రామం ఐదు లేక ఆరు కిలోమీటర్ల దూరంతో పాటు నైసర్గికంగా, భౌగోళికంగా అణువుగా ఉందని అన్నారు. ఇప్పటికే దామెరకుంట గ్రామం వ్యాపార సముదాయంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. 1986లో కొత్త మండలం ప్రకటించే సమయంలో కాటారం మండలానికి చెందిన కొందరు నాయకులు అక్కడికి తరలించారని పేర్కోన్నారు. పూర్వంలో దామెరకుంట మండలం ఏర్పాటు కొరకు పోలీస్ స్టేషన్‌ను, టెలిఫోన్ లైన్‌ను, ఆరోగ్య కేంద్రంను ఏర్పాటు చేశారని పేర్కోన్నారు. కాటారం మండలం ఏర్పడడంతో పోలీస్ స్టేషన్‌ను, హస్పటల్‌ను ఇక్కడి నుండి తరలించారని తెలిపారు. కాటారం వెళ్లడానికి ఈప్రాంత ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. ప్రతిపాదన లేని రాని జాబితాలోని గ్రామాలను మండలాలుగా గుర్తిస్తున్న ప్రభుత్వం గతంలో ప్రతిపాదన ఉన్న దామరకుంట గ్రామాన్ని కూడా మండలంగా వెంటనే ఏర్పాటు చేయాలని యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఆత్మకూరీ స్వామి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా మాంతమ్మ ఊరేగింపు వేడుకలు



**మహముత్తారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో మాంతమ్మ ఊరేగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముదిరాజు కులస్థుల ఆరాధ్య దైవమైన మాంతమ్మ అమ్మవారిని గ్రామంలో శోభయమానంగా ఊరేగింపు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారిని ఊరేగిస్తూ కోరిక కోర్కెలను నెరవేరాలని పలువురు అమ్మవారిని వేడుకున్నారు. గ్రామస్థులు పూజలు, మొక్కులు సమర్పించుకొని కానుకలు కట్టారు. పాడి పంటలు సమృద్ధిగా పండి పిల్లజెల్ల అంతా సుఖసంతోషాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్‌గా కాటారం

-తుది నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

**కాటారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కాటారం, మహముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాలను కలుపుకొని కాటారం కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా అభ్యంతరాలు, అభిప్రాయాలను సేకరించింది. శనివారం తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కాటారం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ తుది నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈమేరకు జిల్లా, మండల అధికారులు కాటారం మండలకేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌ను రెవెన్యూ డివిజన్ కార్యాలయం కోసం పరిశీలించి, దాని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# పరకాలలో నేడు మంత్రి కేటీఆర్ పర్యటన

రూ.114.65కోట్ల పనులకు శంకుస్థాపనలు ,ప్రారంభోత్సవాలు

పశువుల సంతలో భారీబహిరంగ సభ

**పరకాల,ప్రభాతవార్త**

రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ పర ్యటనకు సర్వంద సిద్ధమైంది.నేడు 1గంటలకు నూతన మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.114.65కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారు.అనంతరం పట్టణంలోని పశువుల సంత మైదానంలో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్ ్గననున్నారు.మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ పరకాల పట్టణంలో పెద్ద ఎత్తున స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై హోర్డింగ్‌లు ఏర్పాటుచేశారు.రూ.114.65కోట్ల అభివృద్ది పనులకుగాను శిలాఫలకాలను మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నారు.

**పట్టణం గులాబీ మయం..**

మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పరకాల పట్టణం అంతా గులాబీమయమైంది.పరకాల బస్టాండ్ చౌరస్తా నుండి సంత మైదానం వరకు గూలాబీ జెండాలతో ఏర్పాట్లు చేశారు.పాత ఏటీఎం సెంటర్ అంబేద్కర్ సెంటర్ బట్టల బజార్ ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో గూలాబీ జెండాలతో గూలాబీ మయం చేశారు.

# యువత సేవా భావం కలిగి ఉండాలి : సీఐ

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**

ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఐ రాజు హాజరై మాట్లాడుతూ యువత సేవా భావం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్బల్ పాషా మాట్లాడుతూ ఏటూర్ నాగారం బ్లడ్ డోనర్స్ సేవలు ఎనలేనివని, ఎంతో మంది ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి వారికి సకాలంలో రక్తం దానం చేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం స్వచ్ఛం ద సేవలో భాగస్వాముల్తెన ్వారికి సీఐ రాజు చేతుల మీదుగా మెమోంటో అందజేసి శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిట్టల



శ్రీనివాస్, అబ్బు సతీష్, అజ్మత్ ఖాన్, పెండ్యాల ప్రభాకర్, కత్తెర శ్రీనివాస్, తడక సుమన్, కోడెల నరేష్, కర్నె ప్రణయ్ ప్రసాద్, అల్లంల చంటి, పూజారి వెంక ్టేష్, గజ్జల సుమన్, షాజీదా భేగం, ఎట్టి స్వరూప, చిడెం ప్రభాష్, సంతోష్, శివ, బచ్చు సతీష్, షాకీర, సమీన పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి

-మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి

రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో రైతు బంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ గారె నర్సయ్యతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి భారంగా మారుతున్న తరుణంలో పేదింటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజు, ఢౌడిశెట్టి రామారావు, మచ్చ సత్యం, చిన్నల ఉప్పలయ్య, పొగులకొండ వేణు, మర్రి వెంకటేశం, బల్లెం యాదగిరి, గుడ్ల గురునాథం, పీరని పరశురాములు, కార్పూరి రత్నాకర్ రెడ్డి, పీరని వెంకన్న, యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, బల్లెం రాజశేఖర్, ఐత రాజు, గారె బాబు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పరకాలను జిల్లా చేయాలి..!

పాత నియోజకవర్గాన్ని విస్మరించిన నేతలు

పరకాల,ప్రభాతవార్త

పరకాల జిల్లా కేంద్రంగా చేయాలని అన్ని వర్గాల ప్రజలు గళం ఎత్తి నినదిస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఒకప్పుడు రెండు నియోజవ ర్గాలుగా విలసిల్లేన పరకాల పిడిఎఫ్,కాంగ్రెస్ పార్టీల హయంలో విలసిల్లింది. గతంలో కరీం నగర్ జిల్లాలో కొనసాగిన పరకాల నిజాం కాలం లో ఉద్యమాల కేంద్రంగా నిలిచింది. అలాంటి ఉద్యమ నేతల కేంద్రమైన పరకాలను జిల్లా కేంద్రం చేయకపోవడం విడ్డూరం అని పరకాల సెగ్మెంట్ వాసులు విమర్శించడం గమ నార్హం. ఒకప్పుడు పరకాల నియోజకవర్గంలో పరకాల,రేగొండ,చిట్యాల,మొగుళ్లపల్లి,భూపాలప ల్లి మండలాలు ఉండేవి.పరకాల ప్రాంతం వ్యాపార కే ంద్రంగా విలసిల్లేది.పరకాల జిల్లా చేయాల్సి ంది పోయి పరకాలనే రెండు మండలాలుగా విడదీశారు.ఈ క్రమంలో వ్యాపారులు తమ షాపులను ఖాళీ చేసి వలస వెళ్లిపోతున్నారు.తెలుగు దేశం హయంలో రెవెన్యూ డివిజన్ను తరలించారు.తిరిగి ఉద్యమించిన క్రమంలో డివిజన్ పరకాలకు వచ్చింది.ఇటీవల జరిగిన మార్కెట్ చైర మ్న్ ప్రమాణ స్వీకరణ సభలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పరకాలను కుడాలో కలుపు తామన్నారు. దీంతో భూస్వాములకే లాభం జరుగుతుందని విమర్శలు అర్థమవుతున్నాయి.

**పరకాలను జిల్లా చేయాల్సిందే..**

పరకాలను జిల్లా కేం ద్రంగా చేయాల్సిందేనని స్థానికులు ఉద్యమం చేస్తున్న రెండు పర్యా యాలుగా గెలిచిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్పందించడం లేదని వివిధ వర్గాలప్రజలు ఆరో పిస్తున్నారు. వ్యాపార వర్గాలు బట్టల వర్తకులు, న్యాయవాదులు సైతం పరకాలను జిల్లా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**మినీ స్టేడియం ఉసేలేదు..**

పరకాల మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.పరకాల కేంద్రంగా ఎందరో క్రీడా కారులు ఎదిగారు.అలాంటి పరకాల కేం ద్రంలో మినీ స్టేడియం ఉసేలేకుండా పోయింది.

**సుందరీకరణ పనులకు బ్రేక్..**

పరకాల పట్టణంలో చేపట్టిన సుందరీ కరణ పనులకు బ్రేక్ పడింది.పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ సెంటర్,బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్,మొగుళ్లపల్లి క్రాస్ రోడ్డ వద్ద రాజీపేట,వెల్లంపల్లి రహదారిలో జంక్షన్ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని జన ం విమర్శిస్తున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి, అక్టోబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని తీర్మ లా యపల్లి గ్రామంలో మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి జినుగు బుచ్చి రెడ్డి ఇటీవల మరణించగా ఆదివారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావులు చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల అధికార ప్రతినిధి సంతోష్ గౌడ్, మండల నాయకులు బద్దం వేణు గోపాల్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, గజవెల్లి శేఖర్, అయిత యాకయ్య, గారె కిరణ్, ఉబ్బని సింహాద్రి,అయిత రవి, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న చిన్నారికి ఆర్థిక సహాయం అందజేత



హన్మకొండ,ప్రభాతవార్త

హన్మకొండ 10వ డివిజన్ మడిపి బజార్‌కు చెందిన బియాబాని నాజియ ఇటీవల కరెంట్ షాక్‌కు గురై శరీరమంతా కాలి చికిత్స పొందుతున్న చిన్నారికి ఎస్‌జెపి ఫౌండేషన్ ప్రతినిధులు ఆది వారం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భ ంగా చిన్నారి త్వరగా కోలుకోవాలని భగ వంతుణ్ణి ప్రార్థ ించారు. కార్యక్ర మంలో ఎస్‌జెపి ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కార్యవర్గ మొహమ్మద్ ముస్తాక్,నేహాల్ సభ్యులు కేతిడిరెడ్డి, షేక్ సర్వర్,శరత్‌రెడ్డి

## పాపయ్యపల్లెలో రూ.20 లక్షలతో పంచాయతీ భవనం

**నిర్మాణ పనులను పరిశీలించిన డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్**



వెంకటాపూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనులను ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్‌లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నేతృత్వంలో పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. పల్లె ప్రకృతిలో భాగంగా నర్సరీలు, పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక, ట్రాక్టర్ వంటి వాటిని అందుబాటులోకి తీసకువచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాలైన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రైతులకు 24 గంటల ఉచిత కరంటు, కేసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్‌లు మన రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల లక్ష్మీ, ఉప సర్పంచ్ జానపట్ల సంపత్, పంచాయతీ కార్యదర్శి పరం సింగ్, వార్డు సభ్యులు గాజుల సాంబయ్య, బారాస గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కర్నాకర్, రామంజపూర్ వార్డు సభ్యులు బామిండ్ల అనిల్, వెంకటాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## జియాలజి విభాగ పరిశోధకుడు బోడ వీరన్నకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ డెస్క్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

కేయూ జియాలజి విభాగ పరిశోధకుడు బోడ వీరన్నకు విశ్వ విద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బోడ వీరన్న పెట్రోలోజీ, జియోకెమిస్ట్రీ అండ్ పెట్రో జెనిసిస్ ఆఫ్ ది సివమలై అల్కలినే ప్లుటన్,కోయంబత్తూరు డిస్ట్రిక్ట్ తమిళనాడు, సథరన్ ఇండియన్ పెనిన్సులర్ ప్రోవిన్స్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచర్య ఆర్.మల్లికార్జునరెడ్డి పర్యవేక్షణలో పూరి చేశారు. గుండెంగ గ్రామం గూడూరు మండలం మహబూబాబాద్‌జిల్లాకు చెందిన డాక్టర్ బోడ వీరన్న ప్రస్తుతం హన్మకొండలోని ఒక ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. పలువురుబోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బోడ వీరన్నను అభినందించారు.

## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకుడు వేణుగోపాల్‌రెడ్డికి డాక్టరేట్

ఎడ్యుకేషన్ డెస్క్, అక్టోబరు 8 ప్రభాతవార్త :

కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకుడు సిహెచ్. వేణుగోపాల్‌రెడ్డికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డి రోల్ ఆఫ్ కమర్షియల్ బ్యాంక్స్ ఇన్ ప్రమోటింగ్ రూరల్ ఎంట్రప్రెన్యుర్షిప్ -ఎస్టడీ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య కె.రాజిరెడ్డి పర్యవేక్ష ణలో పూర్తిచేశారు. డాక్టర్ సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డి ప్రస్తుతం నల్గొండ, మహాత్మాగాంధీ యూనివర్శిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో పార్ట్‌టైం అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సిహెచ్.వేణుగోపాల్‌రెడ్డిని అభినం దించారు.

## బిఆర్ఎస్‌కి ప్రత్యామ్నాయం బిజెపి మాత్రమే

**ప్రజల జేబులు కొట్టి తన జేబులు నింపుకోవడమే కేసీఆర్ సర్కార్ టార్గెట్**

**బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



హన్మకొండ,ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ మాత్రమేనని బిజెపి రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఆదివారం హన్మకొండ హంటర్ రోడ్డులోని బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం,పోచారం గ్రామాలనుండి దాదాపు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి మొలుగూరి బిక్షపతితో పాటు డాక్టర్ కాళీప్రసాద్‌రావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కంచే రమేష్,ఇప్ప సతీష్,పల్లెబోయిన రమేష్,రాంబాబు,రాజు తదితరులు ఉన్నారు.కార్య క్రమంలో జిల్లా నాయకులు పాశికంటి రాజేంద్ర ప్రసాద్,దుబాసి వెంకటస్వామి,మండల నాయకులు వడ్ల మహేందర్,కొరే శ్రీనివాస్, కొయ్యడ రమేష్,కొయ్యడ చిర ంజీవి,వడ్ల మొగిలి,పుట్ట నరేష్,జన్ను ఓదెలు పాల్గొన్నారు.

# దొరలకు దడ పుట్టిస్తున్న డాక్టర్ గుండాల మదన్ కుమార్

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

ఏడవ రోజు ప్రజా ఆశీర్వాద యాత్రలో రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట ఇన్చార్జి డాక్టర్ గుండాల మదన్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగులో అడుగు వేస్తు నడుస్తున్న డాక్టర్ గుండాల మదన్ కుమార్ని అసెంబ్లీకి పంపాలి అంటూ బీఎస్పీ శ్రేణుల భారీ ర్యాలీ నర్సంపేట హెడ్ కోటర్లో నెక్కొండ రోడ్డు ద్వారకాపేట్ రోడ్డు వరంగల్ రోడ్డు అంబేద్కర్ సెంటర్ అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ తీశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్ మరియు నియోజకవర్గ బాధ్యులు జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్ మాట్లాడుతూ దోపిడి రాజ్యం నుండి రక్షించుకోవాలంటే బహుజన సమాజ్ పార్టీకి ఓటు వేయాలి అని డాక్టర్ గుండాల మదణ కుమార్ని అసెంబ్లీ పంపాలని బహుజన రాజ్యంలో భూమి లేని నిరుపేదలకు ఎకరం భూమి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉచిత విద్య ఉచిత వైద్యం విదేశీ విద్య కాంట్రాక్టర్లుగా కంపెనీలను పెట్టి విద్యార్థులను తీర్చి తీర్చిదిద్దలన్నారు. బహుజనులు రాజులుగా చేయడమే బహుజన సమాజ్ పార్టీ ఉద్దేశం అని అన్నారు. భారీ ఎత్తున నినాదం చేసుకుంటూ కర పత్రాలు పంయుతూ ఓటు వేయాలి నోటు కూడా వేయాలి అంటూ గడ పగడపకు బీఎస్పి ఏనుగు గుర్తుకు ఓటు వేయాలంటూ బిఎస్పీ శ్రేణులు భారీ ఎత్తున ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు జిల్లా కార్యదర్శి బుర్రి



సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, ఒంటరి రాములు, మంచాల హరీష్, తనువుల బన్నీ, మాదాసి లడ్డు ప్రణయ్, ముదిరాజ్ తనుగుల శ్రీకాంత్, లలిత, విజయ్, చందు లక్ష్మణ్, బిఎస్పీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను మోసం చేస్తున్న కేసీఆర్కు ఓటమి తప్పదు

**-కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ నాయక్**

**చెన్నారావుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయగూడెం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జినుకల కనకమల్లు, ఎంపిటిసి రమ బాయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు రాక్షస పాలన కొనసాగిందని అన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి



ఆనాడు అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు రిజర్వేషన్ల ఊసే ఎత్తని కేసీఆర్కి కాలం చెల్లిందని ఈ సారి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం అంతటా దళిత బంధు ఇస్తామని మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచి ఇప్పుడెమో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళా 10 లక్షల యూనిట్ని 5 కుటుంబాలకు పంచుతున్నామని చెప్పి దళితులని మరొసారి మోసం చేసే కుట్ర జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మధ యాకయ్య గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, అమీరొద్దిన్, బాషబోయిన భిక్షపతి, బండి హరీష్, భాషాబోయిన రమేష్, భాషబోయిన వెంటటేశ్వర్లు, బానోతు రమేష్, చిప్ప ఈశ్వర్, నాయకులు మంచోజు వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

# కరుణ శ్రీ ఈవెంట్స్ వ్యవస్థాక అధ్యక్షుడికి సత్కారం



**నెక్కొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమంలో రాష్ట్రాంలోనే కళా వారులకు అండగా ఉంటూ ఏటా సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను చేపడుతున్న కరుణ శ్రీ ఈవెంట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ (కరుణాకర్)ను తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచలకులు మామిడి హరికృష్ణ శనివారం రవీంద్ర భారతి హైతరాబాద్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి తాను స్వయంగా ప్రచురించిన బతుకమ్మ పాటలు చరిత్ర సాంస్కృతి పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మామిడి హరికృష్ణ మాట్లాడుతూ కళాకారులు కూడా ఎన్నో ప్రతిబంధకాలు ఉన్నా ఉత్సాహంగా కళలను ప్రదర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కళాకారుల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ కళాకారులకు అండగా ఉంటుందన్నారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్య, యక్ష గానం, ఒగ్గ డోలు, కోలటం, కళారూపాలకు తెలంగాణా ప్రభుత్వం భాష సంస్కృతిక శాఖ, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారం అందించడం సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి శ్రీనివాస్ గౌడ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ప్రభుత్వం కార్యదర్శి కేవస్ శ్రీనివాస రాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పి ఫ్లోర్ లీడర్



**నెక్కొండ, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి స్వగ్రామానికి వెల్లి మల్లిక్ యాదవ్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్నితెలియజేసి, నివాళులు జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు, సీనియర్ నాయకులు ఆవుల చంద్రయ్య, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ(యు) నర్సంపేట శాసనసభ అభ్యర్థిగా పెద్దారపు రమేష్

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) బలపరిచిన ఎంసిపిఐ(యు) నర్సంపేట శాసన సభ అభ్యర్థిగా పెద్దారపు రమేష్ని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, ఎంసిపిఐయు జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దారపు రమేష్ నర్సంపేట నియోజకవర్గంలోని అందరికీ సుపరిచితుడు. అనేక కార్మిక రైతు కూలీ భూ పోరాటాల్లో కీలకపాత్ర పోషించారు. పాలక పార్టీలను నిలదీసి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలని అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఎదుర్కొని పేదలకు పట్టాలను, పోడు రైతులకు హక్కు పత్రాలు ఇప్పించారు. నీతికి నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచి అసెంబ్లీ టౌగర్గా పేరుగాంచిన అమరజీవి మద్దికాయల ఓంకార్ ఆశయ సాధనలో ముందుకు సాగుతున్నారు. పెద్దారపు రమేష్ నర్సంపేట నియోజకవర్గంలోని ఉద్యోగులు కార్మికులు రైతులు కూలీలు సామాజిక తరగతులతో సంబంధాలు కలిగి అందరితో మృదు స్వభావంతో మిత్రుత్వంగా ఉన్నందున ఎంసిపిఐయు అభ్యర్థిగా ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.




# ఫోటో ఎక్స్పోను జయప్రదం చేయండి


**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



ఫోటో ఎక్స్పోను జయప్రదం చేయండి అని నర్సంపేట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గిరగాని దుర్గేస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఉదయం 6:00 గంటలకి స్థానిక నర్సంపేట యందు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో గిరగాని దుర్గేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్ పోకి బయలుదేరిన బస్సు యాత్రకి జెండా ఊపి ప్రారంబోత్సవం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీనగర్ కెబిఆర్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె హుస్సేన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6,7,8 మూడు రోజులపాటు జరుగుతున్న ఫోటో ఎక్స్పొ కార్యక్రమంలో నూతనంగా ఫోటో వీడియో కెమెరా చైతన్యాన్ని దేశ విదేశాలలో భాగంగా మన భారతదేశానికి రాష్ట్ర జిల్లా గ్రామాల వారిగా ఫోటో వీడియో గ్రాఫర్లకు ఛాయా చిత్ర పరిజ్ఞానాన్ని క్లుప్తంగా వివరిస్తూ జరిగే శిక్షణ ప్రతి ఫోటో గ్రాఫర్ వినియోగించుకొని చైతన్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరగాని దుర్గేష్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, తక్కెళ్లపల్లి సోమేశ్వర్, గట్ల అమర్చ దొంతి సంతోష్ గౌడ్, బండారి సురేష్, కుసుమ శంకర్, బేతి విశ్వబంధు, ఆలంపెల్లి నరేష్, ఎస్డి జావిద్, అడుప శ్రీకాంత్, చేరాల రాజు, కొంతం సదానందం, తాటికొండ శివ, ఆకుల రాజు, వాల్లజీ సతీష్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గిన్నారపు అనిల్, బానోతు వెంకన్న, బేతి కన్నయ్య, తదితర నర్సంపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్దిని కలిసిన నియోజకవర్గ యూత్ కన్వీనర్లు

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్లుగా నియమింపబడ్డ శానబోయిన రాజ్ కుమార్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు చెన్నారావుపేట మండల యూత్ ఇన్చార్జ్ కంది కృష్ణ చైతన్యలు మర్యాదపుర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి గెలుపు కోసమై శాయ శక్తుల, శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని మరియు నియోజకవర్గ అగ్రస్థాయి నాయకత్వాన్ని మరియు యువతను కలుపుకొని ముందుకు వెళ్తూ ఎక్కడ కూడా అంతరాలు ఏర్పడకుండా ప్రతి ఒక్కరిని సమన్వయ పరుస్తూ ముందుకు సాగుతూ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సలహాలు సూచనలు స్వీకరిస్తూ పార్టీలో యువత యొక్క ప్రాధాన్యతను పెంచుతూ పార్టీ గెలుపుకై కృషి చేస్తామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు తరలిన నర్సంపేట ముదిరాజ్లు

**నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

హైదరాబాద్లో జరిగే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభకు నర్సంపేట ముదిరాజ్లు ఆదివారం తరలి వెళ్లారు. జెండా ఊపి ప్రారంబించిన ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ గుండాల మదన్ కుమార్ ముదిరాజ్, పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, బొల్లా స్వామి ముదిరాజ్, డాక్టర్ నర్సింగం ముదిరాజ్, ఎర్రబెల్లి స్వామి, సదయ్య, సుధాకర్, ఈర్ల రవి ముదిరాజ్లు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం డివిజన్‌ను అభివృద్ధి చేస్తాం

**నివారణకు ఫైర్ స్టేషన్ మంజూరీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు కృతజ్ఞతలు బడే నాగజ్యోతిని గెలిపించి కానుకగా ఇస్తాం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్‌రావు**

**ములుగు, అక్టోబర్ 8, ప్రభతవార్త :**
నూటికి తొంభై మంది ఆదివాసీ గిరిజనులు, దళితులు ఉన్న ఏటూరునాగారం కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయడం, ఏజెనీ ్సలో అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్ కు బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధి పై సిఎం కేసిఆర్‌కు ఎంతో శ్రద్ధ ఉందని దీనితో అర్ధమవుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంత ప్రజలు కోరగానే ములుగును జిల్లా ఏర్పాటు చేశారని, మల్లంపల్లి మండలం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. మల ్లంపలి ్ల మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరీ చేయాలని మంత్రులు సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కేటిఆర్, ఆరోగ్య, ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావుల చొరవతో సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన అన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి కేసిఆర్ వెంటనే స్పందించి మల్లంపల్లి మండలం,



ఏటూరునాగారం డివిజన్‌లను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఏరా ్పటు, ఫైర్ స్టేషన్ మంజూరీకి కృషి చేసిన మంత్రులు కేటిఆర్, హరీష్ రావు, సత్యవతి రాథోడ్, ఎ ్రరబెల్లి దయాకర్ రావులకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏటూరునాగారంకు ఫైర్ స్టేషన్ మంజూరు

**సిఎం కేసిఆర్ తో ములుగు అభివృది**
**టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**
**జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**

**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి కేసిఆర్ ఫైర్ స్టేషన్ మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యరి ్థ బడే నాగజ్యోతి తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధి ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే సాధ్యమని, టిఆర్ఎస్ అభ్యర్థి అజ్మీర చందూలాల్ ఓడిపోయినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి నాడు ములుగు జిల్లా ఇచ్చాడని వారు తెలిపారు. ములుగు ప్రజల సంక్షేమం కోసం మల్లంపల్లి



మండలం ఏర్పాటు, ఏటూరునాగారం డివిజన్, ఫైర్ స్టేషన్ మంజూరు చేశారని వారు పేర్కొన్నారు. ఫైర్ స్టేషన్‌కు అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ (1), స్టేషన్ ఫైర్ ఆఫీసర్ (2), లీడింగ్ ఫైరింగ్ (4), డ్రైవర్ ఆపరేటర్ (5), ఫైర్ మెన్ (20), జూనియర్ అసిస్టెంట్ (1), స్వీపర్ (1) పోస్టులు మంజూరైనట్లు వారు తెలిపారు. సిఎం కేసిఆర్ ములుగు జిల్లా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారని, బిఆర్ఎస్ పార్టీని గెలిపించి జిల్లాతో పాటు రాష్ట్రంలో మరింత అభివృద్ధి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందిందని, వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ మూడవ సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తారని సతీష్ రెడ్డి, నాగజ్యోతిలు పేర్కొన్నారు. గత పాలకుల పాలనలో అన్ని రంగాల్లో వెనుకబడ్డ ములుగు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడంతో కేసిఆర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఏర్పాటు జరిగి ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. ారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ మిగతా రాష్ట్రాలకు సిఎం కేసిఆర్ రోల్ మాడల్‌గా నిలుస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్న సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కేటిఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రేస్ నాయకులు కల్లబొల్లి మాటలు నమ్మవద్దు

**❍ ములుగు జిల్లా, ఏటూరునాగారం డివిజన్ ❍ ఫైర్ స్టేషన్, మల్లంపల్లి మండలం ఏర్పాటు ❍ ముఖ్యమంత్రి కేసిఆర్‌తోనే ములుగు జిల్లా అభివృద్ధి ❍ ములుగు ఎంపిపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని, కాంగ్రేస్ నాయకుల మాయ మాటలను ప్రజలు నమ్మవద్దని ములుగు ఎంపిపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు లో ఆదివారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి పై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి ములుగును అభివృద్ధి చేసేందుకే 2018 ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందూలాల్ ఓటమి పాలైనా జిల్లా ఇచ్చి ప్రజల మనోభావాలకు పెద్దపీట వేశారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ఏటూరునాగారంను డివిజన్ గా ఏర్పాటు చేయడం, గతంలో మల్లంపల్లి మండల ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు మండలం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆదివాసీ గిరిజనులు, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రేస్ పార్టీ పాలనలో ములుగు అభివృద్ధిని పట్టించుకోలేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగాక ములుగు ప్రాంతాన్ని సిఎం కేసిఆర్ సుమారు రెండు కోట్లతో అభివృద్ధి చేశారని ఆమె వివరించారు. ఇంతగా ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాంగ్రేస్ నాయకులు విమర్శిస్తూ తప్పుడు ప్రచారం చేసేందుకు యత్నిస్తున్నారని ఎంపిపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత ్వం చేసిన అభివృద్ధి కాంగ్రేస్ నాయకులకు కనిపించట్లేదా అని ఆమె ప్రశ్నించారు. కేసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగాక ముఖ్యమంత్రి మొదట సాగునీరు కోసం మిషన్ కాకతీయలో కుంటలు చెరువులు మరమ్మతు, త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత కరంటు, ఈ సందర్భంగా ఎంపిపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కేటిఆర్, హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజో ్యతికి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావులకు ఆమె కృతజ్ఞతలు

## ఆత్మ గౌరవ సభకు తరలిన ముదిరాజులు

**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
హైదరాబాద్ లోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ముదిరాజు



ఆత్మ గౌరవ సభకు ములుగు జిల్లా కేంద్రం నుండి ముదిరాజులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అచ్చునూరి కిషన్ ముదిరాజ్, అల్లం రాంచందర్ ముదిరాజ్, ఉప్పు మహేందర్ ముదిరాజ్, ఒన్నాల సాంబయ్య ముదిరాజ్, ఒన్నాల బిక్షపతి ముదిరాజ్, నర్ర రవిశంకర్ ముదిరాజ్, ఒన్నాల చిన్ని ముదిరాజ్, అల్లం మహేందర్ ముదిరాజ్, ఐరవేని శ్రీను ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ములుగు వార్త

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**




**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**
మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా అండగా ఉంటుందని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామంలో మాజీ ఎంపిటీసీ జగన్నాథం గుండెపోటుతో మరణించారు. అలాగే వివిధ కారణాలతో ములుగు జిల్లా కేంద్రంలోని గుడిగడ్డకు చెందిన పాముకుంట్ల ఏసేపు, బండారుపల్లి ఎంపిటీసీ ఇండ్ల సుజాత మామ ఇండ్ల మలిశెట్టి, అంకన్న గూడెం సర్పంచ్ చింత నారాయణ తల్లి యాకమ్మ మృతి చెందగా వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను నాగజ్యోతి పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, వారికి తాము ఎల ్లవేళల అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ములుగు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, బిఆర్ఎస్ నాయకులు సానికొమ్ము రమేష్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాందాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంచు వెంకటేష్, అడ్వకేట్ మేకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభ్యున్నతికి పాటుపడుతున్న కేసిఆర్

**ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరీపై హర్షం వ్యక్తం చేసిన పొదెం క్రిష్ణ ప్రసాద్**

**ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**



ఆదివాసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాటుపడుతున్నాడని ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు పొదెం క్రిష్ణ ప్రసాద్ అన్నారు. ములుగు జిల్లాలో ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు చేసి ఆదివాసీ గిరిజనులు, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సౌలభ్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేయడం అనేది ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని, సిఎం కేసిఆర్ తో అది నెరవేరిందని క్రిష్ణ ప్రసాద్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ స్ఫూర్తితో తన ప్రాణాలను ఫణంగా పెట్టిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. డివిజన్ ఏర్పాటు కోసం కృషిచేసిన సిఎం కేసిఆర్‌కు మంత్రులు కేటిఆర్, హరీష్ రావు, సత ్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావుల, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:ఎమ్మెల్యే పెద్ది

### -కొలువుదీరిన మార్కెట్ కమిటీ

నర్సంపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త

రైతు సంక్షేమం కోసమే టిఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందని ఇందుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాడని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు,ఆదివారం మార్కెట్ యార్డులో నూతన కమిటీ ప్రమాణ స్వీకరోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రాష్ట్రంలోనే నర్సంపేట ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గోదావరి జాలలను పాకాలకు రప్పించి మూడు ఏళ్లుగా రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నామన్నారు.మరోసారి ఆశీర్వదిస్తే మూడవ పంటకు సైతం నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతు బంధు,రైతు భీమా,రుణ మాఫీతో పాటు నర్సంపేట రైతులు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో వ్యవసాయ యంత్రీకికరణను తీసుకొచ్చానన్నారు,దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం అందిచానన్నారు.సుమారు 56 వేల మంది రైతులు నష్టపరిహారాన్ని పొందారన్నారు. అదే కాకుండా సబ్సీడీ మోటార్లు, పాడి



గేదేల పంపిణీ సైతం చేపట్టామన్నారు.వరంగల్ జిల్లాలోనే నర్సంపేట మార్కెట్ ఎంతో ప్రధాన్యత సంతరించుకొందని నూతన పాలక వర్గం ఏర్పాటుతో రాబోయే రోజుల్లో మార్కెట్ కార్యకాలాపాలు జోరు అందుకోవాలన్నారు.నూతన కమిటీ సభ్యులు రైతులకు కోసం పని చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని అన్నారు.పదవి రావాలంటే ఎంతో ఓపికతో,క్రమశిక్షణతో, నిబద్దతతో పని చేయాలన్నారు.రాబోయే రోజుల్లో కూడా పని చేసే వారికి పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా ఛైర్మన్ పొన్నం మొగిలి, వైస్ ఛైర్మన్ రాజేశ్వర రావుతో పాటు పలువురు డైరెక్టర్లను శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు రాయిడీ రవీందర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ గుంటి రజిని కిషన్, మాజీ ఛైర్మన్ నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కార్యదర్శి హరిప్రసాద్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, డివిజన్‌లోని సొసైటీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పిటీసీలు పాల్గొన్నారు.

# పేదప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్08, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం గుడిసెవాసులు ఇండ్ల పట్టాలకై చేపట్టిన నిరాహార దీక్ష రెండవరోజు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో సిఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇల్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆ ఊసే ఎత్తడంలేదని మండిపడ్డాడు. రాష్టంలో 30లక్షల మంది ఇల్లులేని నిరుపేదల ఉంటే కేవలం 2లక్షల మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు కళ్లుతెరిచి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బాను, సీతారాంనాయక్, చిపిరి యాకయ్య, తోట శ్రీనివాస్, ఉమారాణి, విజయలక్ష్మి, శ్రీనివాస్, గోపి, సునిత, బేబి తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలు మోలుగూరి వేస్తే తొలగించిన ఎమ్మెల్యే చల్లా

### పరకాలపై కక్ష సాధిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ పర్యటనను నిరసిస్తూ నేడు పరకాల బంద్

పరకాల,ప్రభాతవార్త

నాడు శిలాఫలకాలు వేస్తే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తొలగించారని మాజీ ఎమ్మెలే య్ మొలుగూరి బిక్షపతి ఆరోపించారు.పరకాలలో నూతన మున్సిపాలిటీ భవనం,సెంట్రల్ లైటింట్‌కు వేసిన శిలాఫలకాన్ని తొలగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం స్తానిక బిజెపి కార్యాలయంలో ఏరా ్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ పరకాల పట్టణ పౌరునిగా పరకాలకు ఏం న్యాయం చేశావని పరకాలకు వస్తున్నావని కేటీఆర్ పర్యటన నిరసిస్తూ సోమవారం పరకాల బందుకు సహరించాలని పరకాల పట్టణ వ్యాపార వాణిజ్య విదా ్యసంస్థలు ప్రజలను బిక్షపతి కోరారు.గాంధీజీ కలలు కన్న గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని నానుడిని దేశ ప్రధానినరే ంద్రమోడీ నెరవ ేరుస్తు న్నారని అలాంటి నరేంద్రమోడీని విమర్శించడం కేటీఆర్‌కు తగదని అన్నారు.తెలంగాణలోని రోడ్లు భవనాలు నిర్మించేది కేంద్ర ప్రభుత్వం నిధులతో అని ఆ విషయం మర్చిపోయి కేసీఆర్ ప్రభుత్వం కేం ద్ర ప్రభుత్వన్ని విమర్శిస్తుందని బిఆర్ఎస్ ప్రభుత్వానికి సింగిల్ డిజిట్‌లో గెలవడం కూడా కష్టమే అని త్వరలో చర్లపల్లి జైలుకు వెళ్లేది బిఆర్ఎస్ పార్టీ నాయకులు అని హెచ్చరించారు. పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి రోజు రోజుకు డి ప్రెషన్‌లకు వెళుతూ ప్రజలతో ఎం మాట్లాడు తున్నాడో తెలివని పరిస్థితుల్లో ఉన్నాడని ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మెల్యేను నిరోదిస్తున్నారని నేడు కూడా వెల్లంపల్లి గ్రామంలో మహిళలు గ్రామా లకు రావద్దని హెచ్చరించిన విషయం ధరా ్మరెడ్డి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఎమ్మె ల్యేకు ఎస్సీఎస్టీలు బహుజన వర్గాలు అంటే నచ్చవని అలాంటి ధర్మారెడ్డి పరకాల నియోజక వర్గంలో అడుగు పెట్టకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు.సంక్షేమ పథకాలు తన అనుచరులకే ఇచ్చి నిజమైన పేద వారిని గుర్తించకుండా వారు



ఎటువంట ిలబ్ధి పొందడం లేదన్నారు.కేటీఆర్ పర్యటన వ్యతిరేకిస్తూ పరకాల బంద్‌కు పిలుపు ఇవ్వడం జరి గిందని స్వచ్ఛందంగా సహరించి విజయవంతం చేయా లని కోరారు.సమావేశంలో బిజెపి కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్,కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్‌లాల్,బిజెపి నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజువీరు,పట్టణ కౌన్సిలర్ కోలనుపాక భద్రయ్య,బెజ్జంకి పూర్ణ చారి, ఉపాధ్యక్షులు నాగేల్లి రంజిత్,పాలకుర్తి తిరుపతి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మార్త రాజ భద్రయ్య, సీనియర్ నాయకులు మారేడుగొండ భాస్కరా చారి,దుబాసి వెంకటస్వామి, ఆకుల రాంబాబు, ముత్యాల దేవేందర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ రుణాలను వెంటనే విడుదల చేయాలి

మహబూబాబాద్‌టౌన్, అక్టోబర్08, ప్రభాతవార్త



రాష్ట్రంలో 2018-19సంవత్సరంలో ఎస్సి కార్పోరేషన్ ద్వారా సెలక్షన్ చేసిన లబ్ధిదారులకు పెండింగ్ రుణాలు వెంటనే విడుదల చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి డి.రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పత్తిపాక సెంటర్‌లో కెవిపిఎస్ సీనియర్ నాయకులు అల్వాల ఆనంద్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామ్మూర్తి మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీలకు 300యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయాలన్నారు. నెహ్రూసెంటర్ నుండి మంగలికాలనీ వరకు రోడ్డు వేడల్పులో భాగంగా ఇండ్లుకూలిపోయిన పేదలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. జిల్లాలోని దళితులందరికి దళితబంధు పథకం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మందుల మహేందర్‌గౌడ్, ఏర్పుగొండ నర్సింహరావు, వెంకన్న, బీమారావు, పరమేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతిక బతుకమ్మ పండగ

### ఎంపీపీ కళావతి

సంగెం,ప్రభాతవార్త

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగని సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు.సంగెం మండల పరిధిలోని కుంటపల్లి,గాంధీనగర్ గ్రామాల్లోస్తానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ చీరల పంపిణీ కార ్యక్రమానికి ఎంపీపీ కళావతి ముఖ్య అతిథిగా హాజరై చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగకు తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరలను అందజేస్తుందని మహిళల మనుగడ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నా ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం మేరీ మట్టి మేరీ సందేశ్ కార్యక్రమ సందర్బంగా కుంటపల్లిలో జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరైయ్యారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు రావిపాటి ఏకామ్రం వెంకటేశ్వర్లు,కావటి వెంకటయ్య, నాయకులు లింగయ్య, శ్రీనివాస్, మొగిలి,దేవేందర్, కార్యదర్శులు, వార్డుసభ్యులుకార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.



# కేటిఆర్ పర్యటనకు వ్యతిరేకంగా యూత్ కాంగ్రేస్ నిరసన

భూపాలపల్లి, అక్టోబర్08, ప్రభాతవార్త



భూపా లపల్లి నియోజక వర్గంలో మంత్రి కేటిఆర్ పర్య టనను నిం సిస్తూ యూత్ కాంగ్రేస్ ఆద్వ ర్యంలో ఆది వారం నిర సన కార్య క్రమం చేప ట్టారు. పట్టణం లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేటిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రేస్ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను ఎంత వరకు అమలు చేశారో వెల్లడించాలని, నిరుద్యోగులకు భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కేటిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

# పాఠశాలలను సమర్ధవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్08, ప్రభాతవార్త



ప్రభుత్వ ప్రధానోపా ద్యాయులు తమ పాఠ శాలలను సమర్ధ వంతంగా నిర్వహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించ డానికి ప్రణాళిక బద్ధంగా కృషిచే యాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామా రావు అన్నారు. ఆదివారం పట్టణం లోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇస్లావత్ లచ్చిరాం అధ్యక్షతన జరిగిన బదిలీపై వెళ్లిన, వచ్చిన ప్రధానోపాద్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఉపాద్యాయ వృత్తిని సామాజిక బాధ్యతగా బావించి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. కొత్తగా ప్రమోషన్ పొందిన వారు నిబద్ధతతో పనిచేయాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన వారిని, ప్రమోషన్‌పై వచ్చిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పరంకుశ రాజభాను చంద్రప్రకాష్, మందుల శ్రీరాములు, రఘునందన్‌రావు, సమ్మెట వెంకటేశ్వర్లు, ఆరుద్ర వెంకటేశ్వర్లు, బాలాజీ, శంకర్, వెంకటేశ్వర్లు, పద్మ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విఫలంపై బిజెపి నాయకుల పెల్ఫీలతో నిరసన

..ప్రజా సంక్షేమ పథకాలు కావు
బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు
..గుడిసె వాసుల కడుపుగొట్టి
బిఆర్ఎస్ నాయకులకు పట్టాలు
..బిఆర్ఎస్ నాయకులకు ఆస్తులు
నగర ప్రజలకు ఇబ్బందులు
..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
కుసుమ సతీష్ బాబు



*వరంగల్ అక్టోబర్ 08 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజా సంక్షేమ పథకాలు కావని బిఆర్ఎస్ సంక్షేమ పథకాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలోని ఆర్.ఎస్ నగర్‌లో హర్ ఘర్ మోదీ హర్ ఘర్ బిజెపి కార్యక్రమం వరంగల్ జిల్లా ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కుసుమ సతీష్ బాబు ఇల్లులేని నిరాశ్రయుల ఇంటిముందు సెల్ఫీతో నిరసన తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఇల్లులేని పేదలను వదిలేసి బిఆరెస్ నాయకులకు అనుచరులకు పట్టాలు ఇచ్చి లబ్ధిదారులకు మోసం చేస్తున్నాడని అన్నారు. గతంలో స్థానిక సమస్యల గురించి బిజెపి పార్టీ తరుపున వెలుగులోకి తీసుకు రావడంతో ప్రస్తుతం రోడ్లు నిర్మించారని అన్నారు. ఎలక్షన్స్ సమయంలో నియోజకవర్గం ఏమ్మెల్యే ఇచ్చిన హామీలు ఈ ప్రాంతంలోని చెరువు నీరు సాఫీగా వెళ్లడం కొరకు కల్వర్ట్ నిర్మాణం చేయడం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. డివిజన్ పరిధిలో ఇప్పటికి ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించలేదని చింతల్ ప్రాంతంలో హై స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ హామీగానే ఉండిపోయిందని అన్నారు. పార్క్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని చేయలేదని చింతల్ ప్రాంతంలో అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతాయని చెప్పిన మాట కేవలం మాటగానే మిగిలిపోయిందని అన్నారు. స్మశాన వాటిక పరిస్థితి దయనీయంగా నదుపాయాలు సక్రమంగా లేకుండా పోయిందని చింతల్ లోని హనుమాన్ గుడి ముందు అభివృద్ధి పనులకు కృషి చేస్తానని ఇప్పటి వరకు చేయలేదని ఇచ్చిన హామీలు నెరవేర్చని తూర్పు ఎమ్మెల్యేను ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరి నాగరాజు, సీనియర్ నాయకులు భైరి మురళి కృష్ణ, మైదం వీర స్వామి, డివిజన్ ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్, డివిజన్ కార్యదర్శి ఆకారపు శేఖర్, డివిజన్ నాయకులు సిద్ధ రాజు, కొంక రాజు, సర్వేశ్, నాగరాణి, విజయ మరియు డివిజన్ కార్యకర్తలు అలాగే 38వ డివిజన్ నాయకులు ఇనుముల రాజు, శ్రీనివాస్ 27వ డివిజన్ నాయకులు సూరా శ్రీనివాస్‌పాల్గొన్నారు.

# కనుల పండుగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

..ఆనందబాష్పాలతో ఒకరికొకరు
ఆత్మీయ పలకరింపు
..అద్భుతంగా ముగిసిన గురువుల
పూజ్యత కార్యక్రమం



*వేలేరు అక్టోబర్ 08 ప్రభాతవార్త:*

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం1985 86వ బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులందరూ ఆదివారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కలిశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల కమిటీ వి.రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, ప్రసాద్, గడమల్ల మొగిలి, శ్రీలక్ష్మీ, మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా వారి ఉపాధ్యాయులైన గొరిశెట్టి ఈశ్వరయ్య, సి.శాంతయ్య, వి.మల్లయ్య, వి.మల్లయ్య, ఎం ఆగయ్య, వి.వెంకటరెడ్డి. ఆర్.సుదాకర్ రెడ్డి, వి.దాజిరెడ్డి లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. చదువు చెప్పిన ఉపాధ్యా యులు తోటి మిత్రులు ఒకరినొకరు కలవడంతో ఆశ్చర్యానికి, ఆనందానికి గురైనారు. ఒకరినొకరు ఏ స్థాయి లో స్థిర పడ్డారో తెలుసుకొని పాత జ్ఞాపకాల ఒడి లో మునిగి పోయి చిలిపి పనులు, క్లాస్ రూమ్ సంఘటనలు ఒకరికొకరు గుర్తుకు చేసుకుంటూ నవ్వుల ఉయ్యాలలో తేలిమాడారు. బ్యాచ్ లో కొందకు పరమపదించిన విషయాన్ని తెలుసు కొని కన్నీటిపర్వంలో నిండిపోయారు. అనంతరం ఎప్పటికి మనం ఇలాగే కలుసుకొని ఒకరి నోకరం తోడుగా నిలబడుతూ అండగా ఉంటూ మనమందరం సంవత్సరానికి ఒక సారి ఇలా కలుసు కొవాలని నిర్ణయించుకున్నారు. ఈకార్య క్రమంలో పూర్వ విద్యార్థులు మురళీకృష్ణ, సాంబ శివుడు, జంపాల పుల్లయ్య, జంపాల వెంకట నర్సయ్య, సత్యనారాయణ, కూరపాటి రాజేందర్, వెన్నం రాజిరెడ్డి, చక్రపాణి, గంజి శ్రీనివాస్, మొగిలిచర్ల చంద్రమౌళి, ఎం సంపత్ నోములు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## కాశీబుగ్గ దసరా ఉత్సవ సమితి
# దసరా వేడుకల ఏర్పాట్లు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 08, ప్రభాతవార్త*



వరంగల్ మహా నగరం లోని కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు దూపం సంపత్ ఆధ్వర్యంలో చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంగణం వద్ద దసరా పండుగ వేడుకల్లో భాగంగా రావణాసురిని వధ కార్యక్రమానికి కావల్సిన ఏర్పాట్లపై ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ ఉత్సవ సమితి కన్వీనర్ బయ్యాస్వామి, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి గుల్లపల్లి రాజ్‌కుమార్, ఆర్టిఏ మెంబర్ గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ బోట్ల సదానందం, ఉత్సవ సమితి కోశాధికారులు గుత్తికొండ నవీన్, ఓం ప్రకాశ్ కొలారియా, దసరా ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు, దేవస్థానం డైరెక్టర్లు, డివిజన్ అధ్యక్షులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

పంట నష్టం రైతులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*ఖిలావరంగల్ అక్టోబర్ 08 ప్రభాతవార్త:*



అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలనే దృక్పదంతో ముఖ్యమంత్రి కెసిఆర్ నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ప్రకటించడం జరిగింది. ఆదివారం తూర్పు నియోజకవర్గం ఖిలా వరంగల్ రంగశాయిపేటలో సుమారు 33లక్షల విలువైన 361 సంట నష్ట చెక్కులను రైతులకు ఎమ్మెల్యే నరేందర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ రైతుల పక్షపాతి కాబట్టే ఏ ప్రభుత్వం ఇప్పటివరకు ఇంత మొత్తంలో పంట నష్టం పరిహారం ఇవ్వలేదని ఒక కెసిఆర్ మాత్రమే ఇచ్చారని అన్నారు. రైతులు బాగుండాలని రైతుబంధు రైతు భీమా 24గంటల కరెంట్ కాళేశ్వరంతో తెలంగాణను సస్యశ్యామలం అన్నపూర్ణగా మార్చారని అన్నారు. ఖిలావరంగల్ రైతుల భూముల సర్వే నంబర్లు తారుమారు అయిన విషయం తెలుసని తప్పకుండా పరిష్కరిస్తానని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేశ్, భైరబోయిన ధామోదర్ యాదవ్, పిఏసి చైర్మన్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్, డివిజన్ నాయకులు రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ శివనగర్
# రామాలయంలో చోరీ

..హుండీ పగలగొట్టి పొమ్మును ఎత్తుకెళ్లిన దొంగలు

*వరంగల్ క్రైం అక్టోబర్ 08 ప్రభాతవార్త:*



నగరంలోని శివనగర్‌లో రామా లయం, శివాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు హుండీ లను పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లిన ఘటన ఆదివారం శివనగర్‌లో చోటు చేసుకుంది. శని వారం రాత్రి రామాలయం, శివాలయంలోని రెండు హుండీలు చోరీకి గురైనట్టు ఆలయ ట్రస్టు అధ్యక్షులు వద్దాల మల్లయ్య, కార్యదర్శి కోశాధికారి చింతం యాదగిరి వెల్లడించారు. చోరీకి పాల్పడిన దొంగలు సిసి కెమెరాలకు చూయింగ్ గమ్‌తో కప్పేసి పథకం ప్రకారం దొంగతనం చేశారని గత ఆరు నెలలుగా హుండీ డబ్బులను లెక్కించ లేదని సుమారు 70వేల వరకు నగదు ఉండొచ్చని ఆలయ భాధ్యులు అంచన వెలుతున్నారు. 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆలయానికి చేరుకుని ఆలయాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ఆలయ కమిటి సభ్యులు స్థానిక మిల్స్ కాలనీ పోలీసులకు పిర్యాదు చేశారని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సిసి కెమెరాలతో పాటు అన్ని కోణాల్లో ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హుస్నాబాద్ లో కాంగ్రెస్దే విజయం

..మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

*భీమదేవరపల్లి అక్టోబర్ 08 ప్రభాతవార్త:*

హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కెసిఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ పుస్తకమును కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అవినీతి పాలనతో ఆగం చేసిన కేసీఆర్ కు రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో చేసిన అప్పు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పు పెరిగిన భూముల ఆస్తుల అమ్మకం తో అవినీతి పాలన పెరిగిందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నీరుగార్చిన కెసిఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఆదరి రవీందర్ చిదురాల స్వరూప డాక్టర్ ఎదులాపురం తిరుపతి చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.




## డివిజన్ ఏర్పాటుపై
# జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గెజిట్ నోటిఫికేషన్

*ములుగు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :*



ఏటూరునాగారం కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశం మేరకు తెలుగు, ఇంగ్లీషు భాషల్లో నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. డివిజన్ ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం కార్యాలయంలో సమర్పించాలని కలెక్టర్ కోరారు.

జనగామ వార్త



# భవన నిర్మాణ కార్మికులకు ఆర్థికసాయం పెంచాలి

**-హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

**- సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడు ఇస్తున్న సంక్షేమ పథకాల ఆర్థికసాయంను పెంచి ఆదుకోవాలని, అలాగే అసంఘటిత రంగంలో ఉన్న హమాలీ కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జనగామ ప్రెస్టన్‌గ్రౌండ్‌లో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు, హమాలీ కార్మికులనుద్దేశించి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్లచిన్నచూపులు చూడడమే కాకుండా కనీసం వారి కుటుంబానికి సహాయపడే సంక్షేమ పథకాలను కూడాపెంచడంలో కార్మికుల కోరికను పట్టించుకోవడంలేదని, సమస్యలు సాధించే వరకు ఎఐటీయుసీ ఆధ్వర్యంలో కార్మికులు పెద్దఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనేక రకాల కార్మికులు తమ సమస్యలకు సాధనకోసం



ఉద్యమాలు చేస్తుంటే అణచాలని చూస్తున్నారు తప్ప సమస్య పరిష్కారం చేయడానికి చొరవ చూపడంలేదని, మరి తెలంగాణ సాధనకోసం తాను ఉద్యమిస్తామని చెబుతున్న కేసీఆర్ ఉద్యమమే లేకపోతే తెలంగాణ వచ్చేదా గుర్తుంచుకోవాలని అన్నారు. భవననిర్మాణ కార్మికులకోసం హమాలీ కార్మికుల సమస్యలపరిష్కారం కోసం నేను వెంటనే సీఎంకు లెటర్ రాసి సమస్యలు పరిష్కరించాలని కోరుతానని కార్మికులకు హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు కళ్యాణలక్ష్మీ మాదిరిగా లక్షరూపాయలు ఇవ్వాలని, సహజ మరణానికి ఐదులక్షలకు పెంచాలని, ప్రమాద బీమాను ఆరునుంచి పదిలక్షలకు పెంచాలని, లేబర్‌కార్డులు రెన్యువల్ ఐదు సంవత్సరాలనుంచి పదిసంవత్సరాలకు పెంచాలని, గీత, నేత కార్మికులకు ఇస్తున్న మాదిరిగా 50సంవత్సరాలు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు హమాలీ కార్మికులకు వెంటనే పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో పెట్టిన ఈసభలో కార్మికులు న్యాయమైన సమస్యలను పరిష్కరించడం కోసం ముందుండి సహకరిస్తానని, కార్మికులు సంఘటితమై చీలిపోకుండా ఐక్యంగా పోరాటం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్ మాట్లాడుతూ వందేళ్ల దీర్ఘకాల పోరాట చరిత్ర కలిగిన ఏఐటీయుసీ అన్నిరంగాల కార్మికులను సంఘటిత పరిచి పోరాటాల ద్వారా అనేక సమస్యలు పరిష్కరించామని ఇప్పుడుకూడా భవన నిర్మాణ కార్మికులు కోరుతున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయుసీ ముందుండి పోరాడుతుందని రాష్ట్ర పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఎన్‌కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారబోయిన ప్రవీణ్, జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, లింగాల రాములు, భారతాల ఉపేందర్, రాజు, దండుగుల రాజు, చామకూర యాకూబ్, గూడెల్లిరాజు, కేమిడి మల్లయ్య, దేవరాజుల కనకయ్య, బాలెముల ఉప్పలయ్య, కొలుపుల సుధాకర్, మోటి శ్రీశైలం, దయ నగేష్, ఎడబెల్లిపోచయ్య, పాకాల స్వామి, మల్లేశం, సదానందం, రాములు, కావటి యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వనిత క్లబ్ గ్రేటర్ జనగామకు అవార్డుల పంట

*జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



వనిత క్లబ్ గ్రేటర్ జనగామకు అవార్డుల పంట పండింది. గోల్డెన్ గార్డెన్ వరంగల్‌లో అట్టహాసంగా జరిగిన గార్లపాటి రికస్ వెంకటేశ్వర సేవ పురస్కారాలు ఈసంవత్సరంలో చేసిన సేవలకు గాను రీజియన్‌చైర్మన్ గార్లపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వనిత క్లబ్ గ్రేటర్ జనగామ వారు అతికొద్ది సమయంలో కేవలం ఐదునెలల్లో దాదాపు నాలుగు లక్షల రూపాయలసేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని, ఈ సేవా కార్యక్రమాలను గుర్తుంచుకుని పదకొండు అవార్డులు రావడం జరిగింది. దీంతోపాటు ఉత్తమ బ్యానర్ ప్రజంటేషన్ అవార్డుకూడా ఈ క్లబ్‌కు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ వరూధిని మాట్లాడుతూ ఈ అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని, మా క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ, కోశాధికారి పులిగిల్ల నాగమని, క్లబ్ సభ్యురాలు అందరి సహకారంతో చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డులతో మా బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, గట్టు వెంకటేశ్వర్లు, పడకంటి రవీందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నూతన ఉత్సవ కమిటీ ఏర్పాటు

*జనగామ టౌన్, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంటలోని దుర్గామాత దేవాలయంలో దుర్గమ్మ పండుగ నిర్వహించి ఆరేళ్లు గడిచిన సందర్భంగా నూతనంగా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పిట్టల సత్యం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య హాజరు కాగా, నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కౌన్సిలర్ కర్రెశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా నీల యాదగిరి, కోశాధికారిగా ముప్పిడి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా బుస్స సిద్దేశ్వర్, పాముకుంట్ల మధు, మోర్తాల ప్రభాకర్, పరకాల ప్రభాకర్, ఆలేటి నరేందర్, కార్యవర్గసభ్యులుగా ఉల్లెంగుల వెంకటేవ్వర్లు, ఉల్లెంగులరాజు, అజ్మీరకిమానాయక్, బొమ్మల జనార్దన్, కళ్యాణం సమ్మయ్య, ఎనగందుల కృష్ణలతో పాటు మరికొంతమంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. దుర్గామాత పండుగను నిర్వహించేందుకు గాను ఈ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## ప్రజాదరణ కలిగిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ

*దేవరుప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



మండలంలోని పెద్దతండా గ్రామానికిచెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోతు బిచ్చు, పాండు, వీరన్న, భిక్కు, నరసింహ, శర్ల, వెంకన్న, దిలీప్, యాదగిరి, అమర్‌సింగ్ తదితరులు కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాచేసి ఆదివారం బీఆర్‌ఎస్‌పార్టీలో మంత్రి దయాకర్‌రావు సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పాలకుర్తిలోని క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీకండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు.

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

*తరిగొప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆవరణలో ఆదివారం ప్రధాని మోడీ తెలంగాణకు చేస్తున్న అభివృద్ధిపై ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు, శ్రీసమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీని ప్రకటించడం అభినందనీయమని, మోడీపాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీజేపీ పార్టీ డబుల్ డెక్కర్ సర్కార్‌ను తీసుకరావాలని కోరారు. బిజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కేవీఎల్ఎన్.రెడ్డి, జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లాప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్‌బ్రహ్మాచారి, కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రామనర్సింహారెడ్డి, దళితమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి ప్రతాప్, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు వెంకటేశ్, మండల నాయకులు అల్పతి నాయక్ పాల్గొన్నారు.

## నేటి గ్రీవెన్స్‌డే రద్దు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఈనెల 9వ తేదీ(సోమవారం) కలెక్టరేట్‌లో నిర్వహించబడే గ్రీవెన్స్ డే ( ప్రజావాణి ) కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సోమవారం ప్రజలు ఎవరూ తమ ఫిర్యాదులను అందచేసేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు

## పాలకుర్తిలో కమలం వికసించడం ఖాయం..

*దేవరుప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



పాలకుర్తిలో కమలం వికసించడం ఖాయమని బీజేపీ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి కర్రెశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని అక్షర గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి కర్రెశ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పాలకుర్తిలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తుందని, బీజేపీ పార్టీని పాలకుర్తి ప్రజలు స్వాగతిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని కేసీఆర్ నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గరే ఉన్నాయని మాట్లాడారు. ఈ సమావేశంలో దుబ్బ రాజశేఖర్, పెదగోని రాజు, అశోక్‌గౌడ్, సంగురాజు, రంజిత్, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనులలో అవకతవకలు

*దేవరుప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కామా రెడ్డిగూడెం గ్రామంలో 14వ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో ఆదివారం గ్రామ పంచా యతీ కార్యాలయంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మండల ఆడిట్ టీమ్ పనుల బిల్లులపై ఉపాధిహామీ కూలీల పనిదినములు, మాస్టర్‌కార్డు, జాబ్‌కార్డుల రికార్డులను పరిశీలించగా దాదాపు లక్షరూపాయలకుపైగా అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ కాగా, ఈనెల 13వ తేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆడిట్ సమావేశం జరుగుతుందని అధికారులు తెలిపారు. సర్పంచ్ బిల్ల అంజమ్మ యాదవ రెడ్డి, ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపసర్పంచ్ మరాఠికృష్ణ, గిరియాదవ్, మహ్మద్ రసూల్, కొండయ్య, ప్రసాద్, పులిపంపుల భాస్కర్, నిఖిల్, హరీష్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు

**- కడియం అహంకారపు మాటలు మానుకోవాలి**

**- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు**



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 8 ప్రభాతవార్త : రాష్ట్రాన్ని దోపిడీ దొంగల ముఠా పరిపాలిస్తున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి గుండె విజయరామారావు ఆరోపించారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని మా గార్డెన్‌లో నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి రాష్ట్రంలో బీజేపీ చతికిల పడిందని, ఆపార్టీకి కేవలం మూడుసీట్లు మాత్రమే వస్తాయని చెప్పడం సిగ్గుచేటన్నారు. బీజేపీకి బూత్‌లెవల్లో కార్యకర్తలు ఉన్నారని, సమయం వచ్చినప్పుడు బీజేపీ సత్తా ఏమిటో చూపిస్తారని పేర్కొన్నారు. కడియం శ్రీహరి తెలంగాణ ద్రోహి తెలంగాణ ఉద్యమంలో ఏ రోజు కూడా పాల్గొనని వ్యక్తి అని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తెలంగాణ ద్రోహి అయినటువంటి కడియంను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆయన నియోజకవర్గానికి ఒక్క డిగ్రీ కళాశాల తీసుకరాలేదని, ప్రైవేటు కళాశాలల ఏర్పాటుకు సహకారం అందించారని ఎద్దేవా చేశారు. తన హయాంలో పాలిటెక్నిక్ కళాశాల తీసుకరావడం జరిగిందన్నారు. దేవాదుల సృష్టికర్త అనిచెప్పుకునే కడియం కొబ్బరికాయ కొట్టినంత మాత్రాన దేవాదుల ప్రాజెక్టు రాలేదని, తన హయాంలోనే అప్పటి సీఎం వైఎస్ఆర్ చొరవతో దేవాదుల వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 442 జూనియర్ కళాశాలలో, 142డిగ్రీ కళాశాలలు, 12విశ్వవిద్యాలయాలలో 1642 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సీఎం కేసీఆర్ వాటిని భర్తీచేయడం లేదని మండిపడ్డారు. నిరుపేదలు విద్యావంతులు కావడం కేసీఆర్‌కు ఇష్టంలేదని, రాష్ట్ర ప్రభుత్వం చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారిని బర్లను గొర్లను కాసుకోమని చెప్పడం బాధారం అన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ నూతన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఏదేమైనా అటు రాష్ట్రంలో ఇటుకేంద్రంలో నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. బీజేపీ తరుపున నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ వచ్చినా మరెవరికైనా వచ్చినా అభ్యర్థి గెలుపు గురించి కృషి చేస్తానన్నారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేశ్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, చిలుక విజయరామారావు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**కొడకండ్ల, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో పలు మండలాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ శాఖమంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దయన్న సోషల్‌మీడియా యూత్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతితిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వాల్లో జరగని అభివృద్ధి కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిందని అన్నారు. కేటీఆర్ పర్యటనను మండలం నుంచిపెద్దఎత్తున జనసమీకరణ చేసి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, ఎంపీపీజ్యోతి రవీంద్రనాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,స్థానిక సంస్థల వ్యవసాయ, దేవస్థాన కమిటీ డైరెక్టర్లు, మండలంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిన ముదిరాజ్‌లు

**తరిగొప్పుల, అక్టోబరు 8 ప్రభాతవార్త :**

హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే ఆత్మగౌరవ సభకు మండలకేంద్రం నుంచి ఆదివారం భారీసంఖ్యలో ముదిరాజ్‌లు తరలివెళ్లారు. ఈసందర్భంగా నాయకుడు చిలువేరు ఉప్పలయ్య మాట్లాడుతూ బీసీ కులాల్లో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లకు అన్ని రాజకీయ పార్టీలు విస్మరణకు గురిచేస్తూ నామినేటెడ్ పదవుల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎంపీ పదవుల్లో అవకాశం కల్పించకుండా నిర్లక్ష్యం వహించకుండా వాటిని సాధించుకునేందుకు మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ పిలుపు మేరకు మండలం నుంచి అన్ని గ్రామాల ముదిరాజ్‌లు భారీ ఎత్తున తరలివెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దండబోయిన రాములు, పుప్పాల ఐలయ్య, భాషబోయిన రాజు, సుంకరి రాజు, సుంకరి కర్ణాకర్, సాంబరాజు, భాషబోయిన వెంకటయ్య, పిల్లి కనకరాజు, రగనబోయిన నాగరాజు, బాలరాజు, మహేందర్ పాల్గొన్నారు.

## వివేకానంద సేవాసమితి వేద ఆయుర్వేదిక్, వెల్‌నెస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

**బచ్చన్నపేట, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉచిత వైద్యశిబిరాన్ని గ్రామసర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీదైన ఆయుర్వేద వైద్యాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా అందించేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. వైద్యశిబిరం నిర్వహణకు సహకారం అందించిన వివేకానంద సేవాసమితి ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. మోకాలు, మెడ, వెన్నుముక, అస్తమా, గ్యాస్ట్రిక్, చర్మసంబందిత వ్యాధులు, కిడ్ని, నరాలు, పైల్స్, మైగ్రేన్, సైనస్, హెయిర్‌పాల్ తదితర వ్యాధులకు సంబంధించి సుమారు 250మంది వైద్యపరీక్షలు చేఇ రూ3లక్షల విలువచేసే మందులు ఉచితంగా అందచేశారు. ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా రోగాన్ని నయం చేసే ఆయుర్వేద మందులను ఉచితంగా అందించడంపట్ల బచ్చన్నపేట ్రపజలు వివేకానంద సేవాసమితి, వేద ఆయుర్వేద ఆస్పత్రి ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో వేద ఆస్పత్రి డాక్టర్ కె.అంజిరెడ్డి, ఆయుర్వేద వైద్యులు డా.కార్తికేయ,డా.సుచరిత, సిబ్బంది హర్షిత, వెంకటేశ్, ఎలేంద్ర, ట్రస్టు, అధ్యక్ష, కార్యదర్శులు మేక బాలసిద్దయ్య, దొంతుల శేఖర్, ఫకీర్ యాదగిరిరెడ్డి, రాపల్లి మహేష్, కొత్తపల్లి శ్రీనివాస్, పులిగిల్ల సుకేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటమి ఖాయం

**రఘునాథపల్లి, అక్టోబరు 8 ప్రభాతవార్త :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని రాష్ట్ర నాయకులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండలపరిధిలోని నిడిగొండ, ఫతేషాపూర్ గ్రామాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్,జిల్లా బీసీసెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, మండల నాయకులు మేకల నరేందర్, లింగాల జోగారెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, దొంగ అంజిరెడ్డి, అధికార ప్రతినిధి జీడికంటి రాజ్‌కుమార్, సర్పంచ్ హయ్యత్ హలీ, ఎంపీటీసీ రచ్చ సోమనాథం, షబ్బీర్‌మియా, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నీలం యువరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృధ్వి, పేర్ని ఉషారవి, లావణ్యరెడ్డి, లక్ష్మారెడ్డి, షబ్బీర్‌మియా, కృష్ణ, శ్రీనివాస్, విక్రమ్, పరుశరాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త :**



రాష్ట్ర ఐటీ శాఖమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు నియోజకవర్గంలో చేయనున్న పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి ఎర్రబెలిన దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కేటీఆర్ నేడుసాయంత్రం సమయంలో తొర్రూరుకు చేరుకుంటారని తొర్రూరులో అంతర్గత సీసీరోడ్లు, మురుగునీటి కాలువలకు శంకుస్థాపనలు చేస్తారని, అలాగే వందపడకల వైద్యశాలకు శంకుస్థాపన చేసానతరని, ఈ రెండు శంకుస్థాపన శిలాఫలకాలను ఆర్ అండ్ బి అతిథిగృహం సమీపంలో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం జరిగే బైక్‌ర్యాలీలో పాల్గొని తరువాత పాలకేంద్రం సమీపంలో నిర్వహించే బహిరంగసభలో పాల్గొంటారని మంత్రి తెలిపారు. అక్కడినుంచి రోడ్డు మార్గాన కొడకండ్లకు చేరుకుని మినీ టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం పాలకుర్తికి చేరుకుని పాలకుర్తి వైద్యశాల ఆవరణలో 50పడకల వైద్యశాలకు శంకుస్థాపన చేస్తారని వివరించారు. సమావేశంలో నియోజకవర్గంలోని పార్టీశ్రేణులు, అభిమానులు, కార్యకర్తలుభారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందచేసిన వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 8 ప్రభాతవార్త :**

మండలంలోని తాటికొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అందచేస్తున్న కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ యువత చెడుమార్గంలో పయనించకుండా ఉండడానికి సీఎం కేసీఆర్ గ్రామాన క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో నిరుపేద క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌ను అందిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఎన్నికల ప్రచార వాల్‌పోస్టర్‌ను సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, మారపాక రేణుక, దామెర ఉపేంద్ర, ఎడమ లావణ్య, బర్మా రాజయ్య, కోఆప్షన్ సభ్యులు భేతి మంజుల, ఆటోయూనియన్ అధ్యక్షుడు ఎండి.సాజిద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ మోసిన్‌అలీ, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి నాగరాజు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# భోజనం కోసం రోడ్డెక్కిన హాస్టల్ విద్యార్థినీలు

చిట్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా హాస్టల్లో భోజనం పెట్టడం లేదని ఆరోపిస్తూ మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థినీలు ప్లేట్లు పట్టుకొని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ ఎస్సీ బాలికల హాస్టల్‌లో సుమారు 30మంది విద్యార్థులు ఉన్నారు. అయితే గత రెండు రోజులుగా హాస్టల్లో వంట మనుషులు వంట చేయడం లేదని, దీంతో తాము పస్తులు ఉంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమి లేక రోడ్డెక్క వలసి వచ్చిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హాస్టల్లో తమకు భోజనం పెట్టె విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థినీలు డిమాండ్ చేశారు. విద్యార్థినీల ఆందోళన కార్యక్రమానికి బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు మద్దతు పలికారు. ఈవిషయమై హాస్టల్ మ్యాట్రిన్ అరుణను వివరణ కోరగా హాస్టల్లో సిబ్బంది ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నట్లు చెప్పారు. గత నాలుగు నెలలుగా వారికి వేతనాలు రాకపోవడం వల్ల హాస్టల్‌లో మధ్యాహ్నం వంట చేయలేదని చెప్పారు. విషయం తెలుసుకుని హాస్టల్‌లో మధ్యాహ్నం సమయానికి వంట చేయించి విద్యార్థినీలకు భోజనం పెట్టడం జరిగిందని వివరణ ఇచ్చారు.



## ముదిరాజ్ ఛలో హైదరాబాద్‌కు తరలిన ముదిరాజులు

గణపురం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండలంలోని ముదిరాజులు సికింద్రాబాదన పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్ హక్కుల సాధన విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక రంగాలలో రిజర్వేషన్ కొరకు ముదిరాజ్ ఛలక్ష హైదరాబాద్ ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాసన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని ముదిరాజులను జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో వేలాది మందిగా ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లారు.

## మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి

-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్

చిట్యాల, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని వరికోలుపల్లి, జడలపేట, భావుసింగ్‌పల్లి, నైన్‌పాక గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు రైతు వేదికలో కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ తొట్ల లక్ష్మీ-ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అతి తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఏపిఎం మంజుల ఆధ్వర్యంలో జడ్పీటీసీ గొర్రె సాగర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్‌లు పెండెం సాంభయ్య, కామిడి రత్నాకర్ రెడ్డి, దామరబోయిన నారాయణ రావు, ఎంపిటీసీ కట్టెకోళ్ల రమేష్, సర్పంచ్‌లు కిరణ్, శిరీష, రవి, ఏకేపి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## నేటి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటాం

భూపాలపల్లిరూరల్, అక్టోబర్08, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గంలో సోమవారం జరిగే మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని పట్టణ కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్ వెల్లడించారు. పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన భూపాలపల్లి నియోజక వర్గంను అభివృద్ది చేయటంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆరు మాసాల క్రితం భూపాలపల్లి పర్యటనకు వచ్చిన కేటీఆర్ ఔటర్ రింగ్ రోడ్డు పనులను నేటికి ప్రారంభించలేదని ఆరోపించారు. 2018లో కాంగ్రేస్ పార్టీతో గెలిచిన గండ్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్‌లో చేరి అభివృద్దిని మరచి పోయారని విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి కల్పించలేదని, ఎస్సీ హాస్టల్స్ లో కనీసం భోజనం పెట్టు పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. సమస్యలు పరిష్కరించకుండా భూపాలపల్లి నియోజక వర్గంలో అడుగుపెడుతున్న మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామని ప్రకటించారు. నాయకులు వెంకీయాదవ్, పృద్వీరాజ్, బొతు రమేష్, రజనీకాంత్, బొతు రాజేష్, శ్రావన్, మహేష్, నాను తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధరలు, బోనస్ ఇవ్వాలి

పాలకుర్తి, అక్టోబరు 8 ప్రభాతవార్త :



రైతులు కష్టపడి పండించిన పంటలకు ఉత్పత్తి ఖర్చుల కంటే తక్కువగా మద్దతు ధరలు ప్రకటించి రైతాంగానికి మోదీ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వాలు మోసం చేస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నాయని, కాబట్టి ఈ ప్రభుత్వాలను గద్దె దించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.జంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో రెండవ రోజు శిక్షణ తరగతులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ధరణిలోపాలను సవరించి ఫీల్డ్ సర్వే ప్రకారం రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, కేరళ ప్రభుత్వం తరహా రైతులు పండించిన అన్నిరకాల పంటలకు బోనస్ ఇవ్వాలని, రైతుబీమా 70సంవత్సరాలకు పెంచాలని రైతులకు 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చందునాయక్, మిట్యానాయక్, నక్కయాకయ్య, బాల్‌నారాయణ, భవాని, బచ్చుశ్రీలత, పనికర రాజు, రాజవ్వ, రాజు, సుధాకర్, రాములు, రామచొక్కం,కుమారస్వామి పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 5వేల మంది అమరులయ్యారు.!

- బోయ కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి బోయ

భూపాలపల్లి రూరల్, అక్టోబరు 8, ప్రభాతవార్త:



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 5వేల మంది అమరులయ్యారని బోయ కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి బోయ అన్నారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి ఉద్యోగుల సంఘం భవనంలో దొడ్డి కొమురయ్య మీటింగ్ ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి దొడ్డి కొమురయ్య సినిమా డైరెక్టర్ ఎం. సేనాపతి అధ్యక్షత వహించగా గోపి బోయ పాల్గొని మాట్లాడారు. దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి సాహసమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ సినిమా ఇంత ఘన విజయం సాధించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, భీమని సత్యనారాయణ, శేఖర్ నాని, ముల్కనూరి భిక్షపతి, నాగ సూర్య, శ్రీనివాసచార్య, సేవానాయక్, చత్రపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా విజయగిరి సమ్మయ్య, కోకన్వీనర్లుగా భీమని సత్యనారాయణ ఎన్నికయ్యారు.

## ములుగు జిల్లాపై కేసీఆర్‌కు ప్రత్యేక మమకారం

రెవెన్యూ డివిజన్ సంబరాల్లో బీఆర్ఎస్ ములుగుజిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు

ఏటూర్‌నాగారం, అక్టోబర్ 08, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ మండల పార్టీ అ ధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారంను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిన సందర్భంగా బాణా సాంచా కాల్చి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకలమర్రి లక్ష్మీనర్సింహారావు (లక్ష్మణ్‌బాబు ) హాజరై మాట్లాడుతూ ఏటూర్‌నాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిన సీఎం కే సీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపి కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాపైకేసీఆర్‌కు ప్రత్యేక మమకారం ఉందని ఆయన అన్నారు. ఏటూర్‌నాగారంను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం ములుగు జిల్లా కేంద్రంగా మెడికల్ కళాశాల ఏర్పాటు, మల్లంపల్లి ని మండలంగా ప్రకటించడం, ఏటూర్‌నారానికి ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేయడం పట్ల ఈ ప్రాంతంపై కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారం సంతోషం వ్యక్తం చేశారు. వారికి కృతజ్ఞతగా ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని గెలిపించి అసెంబ్లీకి పంపిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న రెవెన్యూ డివిజన్ కల నేరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. ఏటూర్‌నాగారం, తాడ్వాయి , మంగపేట, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లోని ప్రజల భూ సమస్యలను ఆర్డీవో కార్యాలయం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు,నాయకులు, కార్యర్తలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బడే నాగజ్యోతిని గెలుపుకోసం అహర్నిశలు కృషి చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, ఎంపిపి అంతటి విజయ నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా పాషా, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, ఎంపిటీసీలు కుమ్మరి స్వప్న చంద్రబాబు, కోట నర్సింహులు, కాకలమర్రి ప్రదీప్‌బాబు, తాడూరి రఘు, కోనేరు నగేష్, గండేపల్లి నర్సయ్య, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు 15లోగా చెల్లించాలి



*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్08, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఈ నెల 15లోగా చెల్లించాలని లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్‌వియం ఫంక్షన్‌హాలులో సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియుటిఎస్ యూనియన్ ఎంతోగానో కృషిచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో 80వేలకు పైగా అత్యధిక ఉపాధ్యాయ సభ్యత్వాలు కలిగిన ఏకైక సంఘం పిఆర్‌టియు మాత్రమేనని అన్నారు. ముందుగా 1970లో పిఆర్‌టియు యూనియన్‌ను స్థాపించిన సమయంలో వ్యవస్థాకులుగా ఉన్న శ్యామల యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేగాకుండా సోమయ్య, భాస్కర్, ఉపేందర్‌లకు కూడా నివాళులు అర్పించి రెండునిమిషాలు మౌనం పాటించారు. సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు త్వరలోనే ముఖ్యమంత్రి ద్వారా తీపికబురు అందిస్తానని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ జిల్లా, మండల బాధ్యులు కుడితి ఉపేందర్‌రెడ్డి, మురళిధర్‌స్వామి, కల్లెం వెంకట్‌రెడ్డి, రామోజి, ఉమాదేవి, గీత, శ్యామలాదేవి, గాయత్రి, శ్రీనివాస్, ఈశ్వర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేనే రాజు నేనే మంత్రిగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

**-ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చకపోతే పార్టీకి తీరని నష్టం**

**-ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు**



*బయ్యారం, అక్టోబర్08, ప్రభాతవార్త*

నేనే రాజు నేనే మంత్రి అన్నట్లుగా ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తీరు ఉందని బిఆర్ఎస్ అదిష్టానం పునరాలోచించి రాబోయే ఎన్నికల్లో ఇల్లందు అభ్యర్దిని మార్చాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం బయ్యారం మండలంలో సోసైటి చైర్మన్ మూల మధూకర్‌రెడ్డి, మండల నాయకుడు దుర్గాప్రసాద్‌ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ అధికార ప్రతినిధితో కలసి పాల్గొని మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరిప్రియ ఆమె భర్త హరిసింగ్ ఆగడాలు అంతులేకుండా పోతున్నాయని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులను లెక్కచేయకుండా వారి ఒంటెద్దు పోకడలతో విసిగి వేసారిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె విధానాలతో స్వంత పార్టీ నాయకులే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అదిష్టానం గ్రహించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. స్థానిక నేతల అభ్యర్ధనలను కాదని హరిప్రియకే బీఫాం ఇస్తే నియోజకవర్గంలో పార్టీకి తీరని నష్టం జరుగడం ఖాయమని, నోటాకైనా ఓటు వేస్తాం కాని బిఆర్ఎస్‌కు మాత్రం ఓటు వేయమని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపిపి చీమల నాగరత్నం, జాని, కృష్ణప్రసాద్, బయ్యారం ఎంపిపి చేపూరి మౌనిక, రవి, దేవిలాల్, ఈసం నర్సింహరావు, రాములునాయక్, తిరుమల శైలజ, సర్పంచ్ కోటమ్మ, కవిత, ఆయా మండల, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సోసైటి డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహ్మద్‌అలీని మంత్రివర్గం నుండి తొలగించాలి

*కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగి, గిరిజన బిడ్డ అయిన బాబునాయక్ చంపపై కోట్టిన రాష్ట్ర హోంమంత్రి మహ్మద్‌అలీని వెంటనే మంత్రివర్గం నుండి తొలగించి మంత్రిపై ఎస్సీ,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి తన గన్‌మెన్ అయిన బాబునాయక్‌పై అకారణంగా ప్రభుత్వ ఉద్యోగి అని కూడా చూడకుండా ఒక మంత్రి అనే సంగతే మరిచిపోయి బాబునాయక్ చెంపపై కోట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎన్‌పిఆర్‌డి మహాధర్నాను జయప్రదం చేయాలి

*కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన సమావేశం లో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు అనేక హామి లు ఇచ్చి ఏ ఒక్క హామిని కూడా సక్రమంగా అమలు చేయలేదనన్నారు. ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని వికలాంగులకు పెన్షన్ రూ.10 వేలకు పెంచాలన్నారు.సమస్యల సాధనకై తలపెట్టిన మహాసభలో వికలాం గులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో కర్నాటి మల్లికార్జున్ ,ముత్తినేని సీతారామయ్య, బాలాజీ, గౌర మ్మ, సారయ్య, మణెమ్మ, మహేష్,యాకయ్య,వీరభద్రం,వీరన్న పాల్గొన్నారు.

## కురవిలో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

*కురవి, అక్టోబర్08, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో రాత్రిపగలు తేడాలేకుండా విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గత నెలరోజులుగా విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియక చీకట్లో గడపాల్సి వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడితే ముందుగా టైమింగ్ పాస్ చేసి మరమత్తులు చేస్తారు గాని కురవి మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు తమ ఇష్టానుసారంగా కరెంట్ తీయడంతో ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందని వారు అంటున్నారు. అసలే వ్యవసాయ సీజన్ కావడంతో చుట్టుప్రక్కల గ్రామాల నుండి రైతులు వ్యవసాయ పనిముట్ల పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చి కరెంట్ లేక తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు యంత్ర పరికరాల అందజేత




*ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్08, ప్రబాతవార్త:*

సబ్సిడీ పై అందజేసే రైతులకు సంబంధించిన యంత్ర పరికరాను ఎమ్మెల్యే హరిప్రియ చేతుల మీదుగా రైతులకు ఐకేపీ కార్యాలయంలో పంపిణిచేశారు.శనివారం ఏపీఎం దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులకు తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న ఆర్ధిక చేయూత,రైతు సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవన్నారు.అనంతరం రూ.10లక్షతోనిర్మించ తలపెట్టిన మండల సమాఖ్య సమావేశ మందిరానికి శంఖుస్థాపన చేశారు.ఇదిఇలా ఉండగ ఏపీఎం దుర్గారావు మాట్లాడుతూ,కస్టమ్ హైరింగ్‌సెంటర్ నుంచి ట్రాక్టర్ మైజ్ సెల్లర్,రోటవేటర్,కల్టివేటర్,ప్లస్‌తైవాన్,పవర్ ప్పెయరులను తక్కువ ధరలకే రైతులకు అందించటం జరిగిందన్నారు.భవిష్యత్తులో సైతం ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంబించిన జీఎం

*ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్, ప్రబాతవార్త:*

ఇల్లందు ఏరియా 24 ఏరియా సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించే క్రికేట్ పోటీలను స్థానిక జీఎం జాన్ ఆనంద్ ఆదివారం ప్రారంబించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,ఈ పోటీల్లో ఇల్లందు,మనగురు ఏరియాకు చెందదిన క్రీడాకారులు పాల్గొన్నట్ల తెలిపారు.పోటీల్లోగెలుపు ఓటము సహజమని ఈ పోటీలో జీవితంతో ఎదురగు కష్ట,నష్టాలను చూపిస్తాయన్నారు.పోటీల్లో ఎంతటి ప్రతిభ,ఓర్పు,నైపుణ్యాఎన్ని ప్రదర్శిస్తారో జీవితంలో సైతం ఆంతే ఓర్పున,సహన కలిగి ఉండాలన్నారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కంపెని స్థాయి పోలీలకు ఎంపికచేయంం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు మల్లయ్య,మోహన్‌రావు, శ్రీనువాసు,అంజిరెడ్డి,యాసఫ్,సాయిస్వరూప్,బాలాజీ లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఆశావర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగభద్రత కల్పించాలి



*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*

ప్రజల ఆరోగ్యం సంరక్షణలో గ్రామాలలో ఇంటింటికి తిరిగి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశావర్కర్లకు పనితగ్గవేతనాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెహ్రూసెంటర్‌లో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం రెంవరోజుకు చేరుకుంది. సమ్మెశిభిరాన్ని సందర్శించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా, రోగాలభారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తు ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో ఆశాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. 18వేల రూపాయలు ఫిక్స్‌డ్ వేతనాలను అందించిఇఎఫ్, ఈఎస్‌ఐ, 5లక్షల ప్రమాద భీమా కల్పించాలని, ఏఎన్‌ఎం జిఎన్‌ఎం పోస్టులలో ఆశాలకు ప్రమోషన్ ఇవ్వాలని, ప్రసూతి సెలవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగించాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో కన్వినర్ కందునూరి శ్రీనివాస్, పి.రమాదేవి, ఉమాదేవి, పుష్ప, రమణ, నమ్మి, ఆశాకుమారి, విజయలక్ష్మీ, సుజాత, కౌసల్య, శాంత, నాగమణి, భద్రమ్మ, జ్యోతి, తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్ధిక చేయూత



*గార్ల, అక్టోబర్8 ప్రభాతవార్త:*

గతనెల12వ తేదిన గుండెపోటుతో మరణించిన పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి, ముల్కనూరులో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తించిన బాణోత్ సోమాని కుటుంబానికి పిఆర్‌టియు ఆర్ధిక చేయూత అందించినట్లు మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ తెలిపారు. శనివారం జరిగిన సర్వసభ్యసమావేశంలో జిల్లా అద్యక్ష,ప్రధానకార్యదర్శులు సంకాబద్రినారాయణ, మిరియాల సతీష్‌రెడ్డి ఆద్వర్యంలో 84వేల రూపాయల చెక్కును సంఘం రాష్ట్ర అద్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సి పూలరవీందర్ సోమాని భార్య రేణుక, పిల్లలు, బాదిత కుటుంబానికి అందజేసి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు కుడితి ఉపేందర్‌రెడ్డి, మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్, జిల్లాబాద్యులు సురేందర్‌రెడ్డి, నాగేశ్వరావు, తదితరులున్నారు.

## ప్రభుత్వాల తప్పుడు విధానాలను తిప్పికొట్టాలి

*మరిపెడ, అక్టోబర్08, ప్రభాతవార్త*



తప్పుడు విధానాలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాల మోసాలను కళారూపాల ద్వారా ఎండగట్టాలని ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 1943లో సర్దార్ అస్మి, సుద్దాల హన్మంతు, నలగొండ అంజన్న మహనీయుల త్యాగాలతో ఏర్పడిన కళారంగం ప్రజానాట్యమండలి అన్నారు. తప్పుడు విధానాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తున్న కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలను ఎండగట్టడానికి ప్రజానాట్యమండలి నడుం బిగించాలన్నారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని మెల్కొల్పడానికి గ్రామగ్రామాన కమిటీలుగా ఏర్పడి ప్రజానాట్యమండలిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్,పత్తేపురపు అర్జయ్య, కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, ఇతర ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పరిపాలన తెలంగాణకు శ్రీరామరక్ష: మంత్రి ఎర్రబెల్లి

## కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు

తొర్రూరు,అక్టోబర్ 08,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పరిపాలన శ్రీరామరక్ష అని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.డివిజన్ కేంద్రంలో ప్రముఖ రియల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆదివారం డివిజన్ కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లితో పాలకేంద్రం నుండి విశ్రాంతి భవనం మీదుగా ఎల్వైఆర్ గార్డెన్ వరకు బారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రికి యాదవ్‌లు భారీ ఎత్తున పాల్గొని ఘణంగా స్వాగతం పలికారు.అనంతరం యాదవ సింహగర్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ బ్రోకర్ మాటలు నమ్మొద్దు అని వారి దుష్ట పరిపాలన వలన తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.దేశాన్ని ఏకదాటిగా 40 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ వాళ్లు సీఎంకేసీర్ అందిస్తున్న దళితబంధు, రైతుబంధు, రైతుభీమా, పెన్షన్లు కేసీఆర్ కిట్లు వంటి పథకాలను అమలు చేశారా""? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నారా? అక్కడ ఇవ్వని కాంగ్రెస్ తెలంగాణలో అలవి గాని హామీలు ఇస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు జనాలకు ఇచ్చేది లేదని అన్నారు .తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలను అన్ని విధాలుగా కంటికి రెప్పలా కాపాడుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగ నిలిపిన గణత సీఎం కేసీఆర్‌దే అన్నారు.మరొసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.మంచి పేరు సంపాదించుకొని ప్రజాసేవకే అంకితమైన రాజేందర్ యాదవ్‌కు త్వరలోనే తగిన గుర్తింపు గౌరవం దక్కెలా చూసే బాధ్యత నాదని మంత్రి హామీ ఇచ్చారు.పట్టణంలోని బీరప్ప గుడికి రూ.2 లక్షలు,అయ్యప్ప గుడికి విరాళంగా రూ. 15 లక్షల విలువ చేసే భూమి పత్రాలను మంత్రి చేతుల మీదుగా సంబంధిత దేవాలయ ట్రస్ట్‌కు అందజేశారు.అదేవిధంగా మంత్రి బీరప్ప గుడికి రూ.10 లక్షలు,గంగమ్మ గుడికి మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య,జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్,పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,జిల్లా రైతుబంధు సమితి సభ్యులు రామసహాయం కిషోర్ రెడ్డి,కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,నాయకులు మణిరాజ్, రవి, రామలింగం,గుండాల నర్సయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘాల ప్రముఖులు, యాదవులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సీఎం కేసీఆర్‌తోనే దళితుల అభివృద్ధి

### -పట్టాలను పంపిణీ చేసిన మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు,అక్టోబర్ 08,ప్రభాతవార్త,

తొర్రూరు సీఎం కేసిఆర్‌తోనే దళితులు అభివృద్ధి చెందారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో 33 మంది ఎస్సీ లబ్ధిదారులకు 75 గజాల స్థలాల పట్టాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ 75 ఏళ్ల భారత స్వాతంత్రంలో దళితులను అన్ని రకాల ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు.దళితులకు దళిత బంధుతో వారి సామాజిక స్థితిగతులు మార్పు చెందాయన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తున్నది కేవలం మన తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు.దళితుల అభ్యున్నతికిస్తున్న సీఎం కేసీఆర్ గారిని మరోసారి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు,దళితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫిసర్‌గా అనిల్ కుమార్

నెల్లికుదురు, అక్టోబర్08, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌గా మర్సకట్ల అనిల్‌కుమార్‌ను నియమించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. అనిల్‌కుమార్ ప్రస్తుతం నెల్లికుదురు కళాశాలలో వృక్షశాస్త్రంలో అద్యాపకునిగా విదులు నిర్వహిస్తున్నాడు. గతంలో తొర్రూరు జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫిసర్‌గా విధులు నిర్వహించి యూనివర్సిటిస్థాయి ఉత్తమ ప్రొగ్రాం ఆఫిసర్‌గా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి, సమాజసేవలో తనదైన పాత్ర పోషిస్తానన్నారు. కళాశాలకు వచ్చే పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. అనంతరం ఆయనను కళాశాల ప్రిన్సిపాల్, అద్యపకులు, అద్యాపకేతర బృందం అభినందించారు.

## ఉపాధి కూలీలకు లంచ్‌బాక్సుల పంపిణీ

పెద్దవంగర, అక్టోబర్08, ప్రభాతవార్త

మండలంలోని చిన్నవంగర గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధిహామిలో పనిచేస్తున్న కూలీలకు ఒక బ్యాగు, వాటర్‌బాటిల్, టిఫిన్‌బాక్సు కిట్‌ను ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్‌రెడ్డితో కలసి బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునిల్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఉన్న పేదవారికి అనేక రకాలుగా సహాయం చేస్తున్న ఘనత రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాకనాటి సోమారెడ్డి, విజయపాల్‌రెడ్డి, జలగం శేఖర్, యాకయ్య, బోయిని ఉపేందర్, సమ్మయ్య, శ్రీరాం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు భూమిపూజ

పాల్వంచ, అక్టోబర్ 8 - ప్రభాతవార్త:

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతీ సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో భూమిపూజ జరిగింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ఊరంతా బాగుండాలి, రాష్ట్రం అంతా బాగుండాలి, దేశమంతా బాగుండాలి, అంతా సుభిక్షంగా ఉండాలని చెప్పి పూజలు చేయుట హోమాలు చేయడం జరుగుతందని అన్నారు. వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, మంగారావు, పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర, అక్టోబర్08, ప్రభాతవార్త

మండలంలోని బిసితండా గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ యువ నాయకులు ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్‌రెడ్డిని బిసితండాకు వచ్చిన సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాకనాటి సోమారెడ్డి, విజయపాల్‌రెడ్డి, ధరావత్‌నవీన్, వెల్మా, దేవేందర్, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.



## ఓబిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం

తొర్రూరు రూరల్, అక్టోబర్08, ప్రభాతవార్త

ఓబిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యమని అఖిలభారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ జిల్లా అధ్యక్షుడు పంజాల యాకేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని గుర్తురు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్నాయని మండిపడ్డాడు. ప్రధాన పార్టీలు బిసిలను ఓటర్లుగా చూస్తున్నాయని వారికి జనాభా దమాషా ప్రకారం సీట్లు కేటాయించడం లేదన్నారు. జనాభాలో బిసిల వాట అత్యధికమని వారి సహకారంతోనే గద్దనెక్కిన ప్రభుత్వాలు వారి ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిసి వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాటం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర ఎల్లాగౌడ్, పంజాల సాయి, మల్లయ్య, శ్రీధర్, అశోక్, ఉప్పలయ్య, సాయిమల్లు తదితరులు పాల్గొన్నారు.



# పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీల నిర్మాణం

### -రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, అక్టోబర్08, ప్రభాతవార్త



పరిపాలన సౌలభ్యం కోసమే గ్రామపంచాయతీల నిర్మాణం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రూ.20లక్షలతో గ్రామపంచాయతీని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఒక్క వెంకటాపురం గ్రామానికే రూ.21కోట్లు వెచ్చించి అన్నివిధాలుగా అభివృద్ధిపరుస్తున్నామని మండలంలో ఈ గ్రామాన్ని ప్రత్యేక కూడలిగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒకప్పుడు గ్రామంలో రోడ్లు, మంచినీరు సరిగా లేవని ఇవాళ అన్నిరకాల మౌళిక సదుపాయాలను కల్పించుకున్నామన్నారు. తన 40ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇప్పటి వరకు ఇలాంటి ముఖ్యమంత్రిని చూడలేదన్నారు. ప్రజా అవసరాలకు సరిపోయే పథకాలన్నింటిని రూపొందించి అమలు చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకం అందని గ్రామం, కుటుంబ లేదన్నారు. మరోసారి సిఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, ఎంపిటిసి సుజాత, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ హరిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎంపివో గౌస్, గ్రామపార్టీ అధ్యక్షుడు బొలగాని శ్రీనివాస్, గ్రామస్థులు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలి

**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

మండలంలోని కొల్లాపురం, బొద్దుగొండ, జగన్నాయకులగూడెం గ్రామాలను ఏజెన్సీ షెడ్యూలు గ్రామాలుగా గుర్తించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ డిమాండ్ చేసారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎఎస్‌పి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో దాదాపు 276 రెవెన్యూ గ్రామాలను ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతాలుగా గుర్తించాలని అప్పటి ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినప్పటికీ కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఐటిడిఎ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఆదివాసీ గ్రామాలలోని ఆదివాసీలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు దొరకక ఎంతో నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణా ప్రాంతంలో అధిక ఆదివాసీ జనాభా కలిగి ఉన్న నాన్ షెడ్యూలు గ్రామాలను 5వ షెడ్యూలు గ్రామాలుగా గుర్తించేందుకు గిరిజన సంక్షేమశాఖ నివేదికలు తీసుకొని కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపించకుండా వాటిని బుట్టదాఖలు చేసారని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీ జనభా అధికంగా ఉన్న నాన్ షెడ్యూల్



గ్రామాలను షెడ్యూలు గ్రామాలుగా గుర్తించి ఆదివాసీలకు తగిన న్యాయం చేయాలని, ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరలో చేపట్టాలని డిమాండ్ చేసారు. లేదంటే అవసరమైతే ఎన్నికలను కూడా బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఎఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి సోలం సాగర్, జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్, దారం నరేష్, దారం సాంబరాజు, కారం లక్ష్మయ్య, పెనక రాములు, భధ్రయ్య, వీరభధ్రం, కృష్ణ, భిక్షపతి పాల్గొన్నారు.




## కోతుల దాడిలో వృద్ధునికి గాయాలు

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని కల్వల గ్రామంలో కోతులదాడిలో వృద్ధునికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని కల్వల గ్రామానికి చెందిన దయ్యాల సాయిలు ఆరుబయట ఉన్న సమయంలో కోతుల గుంపు ఒక్కసారిగా మీదపడి తీవ్రంగా గాయపరి చాయి. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో రోజురోజుకు కోతుల బెడద ఎక్కువ అవుతుందని వెంటనే వాటిని అరికట్టేలా గ్రామస్థులు కోరుతున్నారు.

## కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

బిఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానని



మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని దనసరి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ వార్డు మెంబర్, పార్టీకి చెందిన సుమారు 50మంది కుటుంబాలు బిఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణిరవీందర్‌రెడ్డి, ఎంపిపిలు ఓలం చంద్రమోహన్, జెడ్పిటిసి శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాధరపు సత్యనారాయణరావు, మండలపార్టీ అధ్యక్షుడు నజీర్‌మహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ డబ్బు దారి మళ్లించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**గంగారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

గంగారం మండలంలోని తునికాకు కూలీలలకు చెందాల్సిన బోనస్ డబ్బులను దారి మళ్లించిన అటవీ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్‌లపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేసారు. గంగారం రేంజ్‌లో తునికాకు బోనస్ కింద కూలీలకు రూ.50 కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా అట్టి మొత్తాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్న వ్యక్తి సహకారంతో పక్కదారి పట్టించిన అటవీ అధికారులు నిధుల దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి భాధ్యులపై చట్ట పరంగా కఠిన చర్యలు చేపట్టాలని, పక్కదారి పట్టించిన మొత్తాన్ని వారి నుండి రికవరీ చేసి కూలీలకు పంపిణి చేయాలని రవి డిమాండ్ చేసారు.

## గడప గడపకు కాంగ్రెస్ విజయవంతం చేయాలి



**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల గురించి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో విస్తృత ప్రచారం చేపట్టాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి కోరారు. గూడూరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ గ్యారంటీ సంక్షేమ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన బ్లాక్ కాంగ్రెస్ కమిటీకి చెందిన ప్రతినిధులను ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలకు పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో గిరిజనుడు మృతి

**గూడూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన అజ్మీర బాలోజి (35) అనే గిరిజన రైతు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన వాంకుడోతు గణేష్ తన వ్యవసాయబావి వద్ద విద్యుత్‌మోటారు స్టార్టర్ బావిలో పడిపోగా దానిని బయటకు తీసేందుకు బాలోజి సాయం కోరాడు. కాగా దానిని తీసే ప్రయత్నంలో బాలోజి విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో బాలోజి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ రాణాప్రతాప్ తెలిపారు. గణేష్‌కు చెందిన వ్యవసాయబావి వద్ద మోటర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుద్ఘాతానికి గురై బాలోజి మృతి చెందినట్లు పద్మ తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇదిలా ఉండగా గణేష్ కారణంగానే బాలోజి విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడని బాలోజి కుటుంబ సభ్యులు, బంధువులు నిలదీయడంతో ఆ కుటుంబానికి నష్టపరిహారం అందించేందుకు గణేష్ అంగీకరించినట్లు తెలిసింది.

## గంగారంలో సమృద్ధి దివస్ సదస్సు




**గంగారం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

నీతి అయోగ్ సంకల్ప సప్తహాలో భాగంగా గంగారం మండల కేంద్రంలో ఆదివారం ఐకెపి ఆధ్వర్యంలో సమృద్ధి దివస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతువేదిక భవనంలో పొదుపు సంఘాల మహిళలతో నిర్వహించిన సదస్సులో ఉపసర్పంచ్ నర్సయ్య, గ్రామ పెద్దలు బూర్క వెంకటయ్య, యాదగిరిలు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం ద్వారా అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధిని సాధించాలన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. వెనకబాటులో ఉన్న ఏజెన్సీ మండలంలోని గ్రామాలలో స్వయం సహాయక గ్రూపుల మహిళలు తమ ప్రాంతాలలో లభించే వనరులతో చిన్నచిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి మెరుగైన అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. గంగారం, మడగూడెం ప్రాంతాల్లో సున్నం విరివిగా లభిస్తున్నందున చాక్‌పీస్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అటవీప్రాంతమైనందను ఇక్కడ విస్తరాకులు, వెదురు, ఇప్పపువ్వు తదితరాలు సమృద్ధిగా లభిస్తున్నందున వీటిని సేకరించి పరిశ్రమల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలసమాఖ్య ప్రతినిధులు, ఐకెపి సిసిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో ఒకరు మృతి

### మరొకరికి గాయాలు



**కేసముద్రం, అక్టోబర్ 8, ప్రభాతవార్త**

ఓ భవనంపై సిమెంట్ పనులు చేస్తున్న తాపీ మేస్త్రీలు విద్యుద్ఘాతానికి గురి కాగా అందులో ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలపాలైన సంఘటన విలేజి కేసముద్రంలో ఆదివారం జరిగింది. విలేజి కేసముద్రంలోని హైస్కూల్ సమీపంలో ఒక భవనంపై అదే గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీలు గడ్డం మురళి, వేముల యాకయ్యలు సిమెంట్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఐరన్‌రాడ్స్ బెండ్ చేసే సమయంలో అవి పైన ఉన్న విద్యుత్‌లైన్‌కు తాకడంతో తొలుత వేముల యాకయ్య విద్యుద్ఘాతానికి గురయ్యాడు. ఆ సమయంలో పక్కనే ఉన్న మురళి ఒక్కసారిగా యాకయ్యను కాపాడేందుకు ప్రయత్నించాడు. దీంతో మురళి కూడా విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందగా యాకయ్య తీవ్ర గాయాలతో బయట పడ్డాడు. మృతుడు మురళికి ఒక పాప, బాబు ఉన్నారు, ఆయన మృతితో గ్రామంలో విశాదం నెలకొంది.

## పంటల నష్టపరిహారం చెక్కుల పంపిణీ

**దుగ్గొండి, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఆదివారం పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెక్కులను మండల వ్యవసాయ అదికారి చిలువేరు దయాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విశ్వశాంతి, రమేష్, రైతులు పాల్గొన్నారు.

# అన్ని కులాలకు సామాజిక న్యాయం

## రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్



సంగెం,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలకు సమాంతర సామాజిక న్యాయం చేయాలని రాష్ట్ర ఐటీశాఖ మ ంత్రి కేటీఆర్ అన్నారు. ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో పలు అభివృద్ధికార్యక్రమాల ప్రారంభోత్స వాలకు వచ్చిన మంత్రి కేటీఆర్ హన్మ కొండలోని అల ంకార్ జ ంక్షన్ వద్ద రూ. 5.50కోట్లతో నిర్మించనున్న మున్నూరు కాపు నూతన భవనానికి మం త్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు వద్ది రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్‌లో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఉమ్మడి రాష్ట్ర పాలనలో వారికి కావాల్సిన ఆర్థికంగా గానీ సామాజికంగా గానీ వారికి ఎలాంటి న్యాయం జరగలేదని వివిధ కులాల వారిగా ఉన్న నిరుపేద, మధ్యతరగతి కుటు ంబాలు వారి జీవన మనుగడ నల్లేరుపై నడక లాగా ఉండే దని అటు కక్కలేక ఇటు మింగలేక వారి జీవనం గడిచేదని ప్రత్యేక తెలంగాణ సాధించుకున్నాక సీఎం కేసీఆర్ ఆయా వృత్తి కులాల వారికి జీవనోపాధి కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. రా జకీయంలో సైతం సామాజికంగా సముచిత స్దానం కల్పించడం జరుగు తుందన్నారు. కులాల వారిగా భవనా లకు స్థలాలతో పాటు నిధులు కేటాయించి ఇస్తున్నామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని నూతన ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టెందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఏ కుల సంఘమైన బిఆర్ఎస్ ఆ సంఘం వారి కష్టసుఖాల్లో పాలు పంచు కుంటూ ఆ సంఘాల మను గడ కోసం కృషి చేస్తున్నా మన్నారు. ఏ ప్రభుత్వమైతే కుల సంఘాల కోసం పాటు పడు తుందో మళ్లీ అదే ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకురావాలని కోరారు. కార్యక్ర మం లో ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్య క్షులు కటకం పెంటయ్య, అపెక్స్ కమిటీ చైర్మన్ పుట్టం పురుషోత్తరావు పటేల్, మున్నూరు కాపు సంఘం నాయకులు హరి రామాదేవి, మాడిశెట్టి అరుందతి పటేల్, కనుకుంట్ల రవి కుమార్ పటేల్, గైనేని రాజన్, కంబంపాటి కుమార స్వామిపటేల్, శ్రీధర్‌రావు పటేల్, పూజారి సత్యా నారాయణ పటేల్, రంగరాజు రతా ్నకర్‌రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏండ్ల కల సాకారం చేసిన బిఆర్ఎస్ పార్టీ

## పేదవారి కన్నీటిని తుడిచిన గొప్పనేత ఎమ్మెల్యే నరేందర్
## పేదల గుడిసెలో జ్యోతి వెలిగించిన ఎమ్మెల్యే నరేందర్
## తూర్పులో ప్రతి పేదవాడి ఇంట్లో సంక్షేమ పథకం

పోచమ్మ మైదాన్,అక్టోబర్ 08, ప్రభాతవార్త





సంక్షేమాలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. సిఎం కేసిఆర్ నాయకత్వం, మంత్రి కేటిఆర్ మార్గ నిర్ధేశంతో తెలంగాణ అంతటా అభివృద్ధితో పాటు నిరు పేదల ఇంట సంక్షేమ పథకాల పండుగ వాతా వరణం నెలకొంది. వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 13, 32వ డివిజన్లలోని ఎమ్‌హెచ్ నగర్, బిఆర్ నగర్, రాజీవ్ కాలనీ, ఎన్‌ఎన్ నగర్, గాయత్రి నగర్ కాలనీల్లో గుడిసెల వాసులకు జీఓ 58, 59 ద్వారా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పట్టాలను అంది ంచారు. ఎన్నోఏండ్ల చిరకాల వాంఛ వారి గుడిసెల స్థలాలకు హక్కు దారులను చేస్తూ ఎమ్మెల్యే వారితో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వారి హక్కు అనే స్థలాల పట్టాలను వారికి అందించి ప్రతి పేదవాడి ఇంట్లో ఆనందరపు జ్యోతులు వెలిగించాడు. మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నరేందర్‌కు ఆ పేదలు నీరజనాలు పలి కారు. తమ బతుకుల్లో వెలు గులు నింపి వారి కల సాకారం చేసిన ఎమ్మెల్యే నరేందర్‌ను భారీ మె జార్టీతో గెలిపి స్తామంటూ ప్రజలందరూ ముక్త కంఠంతో నిన దించారు. అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 21వ డివిజన్ ఎల్బీ నగర్‌లో రూ. 20లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, టెలికాం కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ ఆర్థిక సాయం మార్చిలో కురిసిన అకాల వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దృక్పథంతో ముఖ్యమంత్రి కేసిఆర్ నాడు నష్టపోయిన రైతులను పరామర్శించి పరిహారం ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగానే ఆదివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశా యిపేటలో సుమారు రూ.33 లక్షల విలువైన పంటనష్టం చెక్కులను 361 మంది రైతులకు అందించారు. అన్ని వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వాన్ని ఆదరించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన తనకు కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే నరేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సురేష్ జ్యోషి, పల్లం పద్మ రవి, సోమిశెట్టి ప్రవీణ్, బోగి సువర్ణ సురేష్, ఎండి పుర్ఖాన్, మాజీ కార్పొరేటర్లు, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, డివిజన్ ఇంఛార్జి మావురపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి, రైతు బంధు నాయకులు. రైతు సంఘాల నాయకులు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్ రైతులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధిపై పార్టీల వైఖరి వెల్లడించాలి

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 8 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందే బీసీల సమగ్రాభివృద్ధి సంక్షేమంపట్ల తమ వైఖరివెల్లడించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ తిరునారి శేషు సోమిడి అంజన్ రావు నూతనకంటి ఆనందం, ధారబోయిన సతీష్, ఐలాపురం వేణుచారి బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలను డిమాండ్ చేశారు. బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు బీసీల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే అధికారంలోకి వస్తే బీసీల కోసం ఏం చేస్తారో ఎన్నికలకు ముందు స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్‌చేశారు. బీసీలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కార్పోరేషన్‌లకు ఫెడరేషన్‌లకు నిధులు, బీసీలకు సబ్‌ప్లాన్, బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వృత్తుల పరిరక్షణ లాంటి తొమ్మిది అంశాలతో రూపొందించిన బీసీ అజెండాపై పార్టీల వైఖరికోసం వారి ముందు పెడుతున్నామని తెలియచేశారు. ఈ తొమ్మిది సంవత్సరాల టీఆర్ఎస్ పాలన కాలంలో రాజకీయంగా ఆర్థికంగా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ కేటా యింపులలో కార్పోరేషన్‌కు నిధులను కేటాయించ డంలో బీసీ విద్యార్థులకు ఫీజు రియం బర్స్‌మెంట్ చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రించిందని, రాబోయే శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడానికి అధికార బీఆర్ఎస్ పార్టీ కేవలం 22మంది బీసీలకు మాత్రమే అవకాశం కల్పించిందని, కాంగ్రెస్, బీజేపీలైన బీసీలకు సముచిత స్థానాలు కేటాయించాలని డిమాండ్‌చేశారు. బీసీల అభివృద్ధి సంక్షేమంపై స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకే బీసీలు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. బీసీ అజెండా కాపీలను వివిధ పార్టీల తరుపున పోటీచేసి బీసీ అభ్యర్థులకు పంపిస్తామని తెలిపారు. ఇప్పటికే బీసీ అజెండాను సీఎం కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీకి అందచేశామన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు చిన్నాల యశ్వంత్‌యాదవ్, వినయ్‌చారి, అనిల్ డేనియల్, రమేష్, చితేందరన, అరుణ్, అజయ్ రాము, బోస్ పాల్గొన్నారు.

# నేడు మెగా జాబ్‌మేళా

మహబూబాబాద్, అక్టోబర్08, ప్రభాతవార్త



మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్‌మేళ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కూతురు తేజస్వి, కుమారుడు సూర్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ నిరుద్యోగ యువతకు అండగా నిలిచి ఉపాధిని వారి దరికి చేర్చాలనే మహోన్నత ఆశయంతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 70కి పైగా కంపెనీలు 2500పైగా ఉద్యోగాలతో ఉదయం 9గంటల నుండి 4గంటల వరకు జాబ్‌మేళ ఉంటుందన్నారు. పదొవ తరగతి నుండి డిగ్రీ, పిజి విద్యార్హత ఉన్న వారందరు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. తమ సర్టిఫికెట్‌లతో హాజరుకావాలని సూచించారు.

# ప్రాజెక్టులపై ఐటిడిఏ పట్టింపేది ...?

**-వృధాగా పోతున్న గౌరవరం వాగు సాగునీరు**
**-జిల్లా కలెక్టర్ ఆదేశించినా ఇంజనీర్లకు నిర్లక్ష్యమేనాయే ..?**
**-వందలాది ఎకరాల భూములు సాగు కోల్పోయిన వైనం**
**-పంటలు పండక అనేక కుటుంబాలు ఆకలి కేకలు**
**-ప్రాజెక్టును నిర్మిస్తే 5వేలకు పైగా ఎకరాలలో రెండు పంటలు**
**-నర్సాపురం ఎంపీటీసీ నాలి సుమలత రమేష్ ఆరోపణ**

మేడారం, ప్రభాతవార్త :





గిరిజనుల భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టులపై ఐటిడిఏ పట్టింపేదని గిరిజన సంఘాల నాయకులకు ప్రజాప్రతినిధులు ప్రశ్ని స్తున్నారు. దశాబ్దాల కాలంగా గౌరవరం వాగు ఎల్లకాలం జీవనదిగా ప్రవహి స్తుంది. మాజీ మంత్రి అజ్మీరా చందులాల్ వాగును సందర్శించి వాగుపై ప్రాజెక్టును నిర్మిస్తే వేలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయన్నారు. కాటాపురం, అన్నారం, గంగారం, భూపతిపురం, దామరవాయి, తంబాపురం, పైలాపురం ఈ గ్రామాల రైతులు సాగుచేసేది వేలాది ఎకరాల్లో రెండు పంటలు పండిస్తారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఛీఫ్ సెక్రటరి వద్దకు తీసుకువెళ్లగా మంజూరు చేసి ఫైల్ పంపించారు. ఇంతలోనే వర్షాకాలం రావడం, ఎన్నికల సందడిలో ఫైల్ వెనుకబడి పోయింది. ఈ వాగుపై వంతెన నిర్మాణం కూడా చెందులాల్ హాయాంలోనే జరిగింది. గౌరవరం ప్రాజెక్టు నిర్మిస్తే షెట్టర్‌లు కొత్తవి పెట్టినట్లు అయితే నీటి నిల్వ ఉంటుంది.

### -సాగు నీరు కోసం రైతుల కష్టాలు

గిరిజనులు సాగు చేసే భూములకు నీళ్ళు లేక అవస్థలు పడుతున్నారని నర్సాపురం నాలి సుమలత రమేష్ అన్నారు. ఆదివారం గౌరవరం వాగును సందర్శించి పరిశీలించారు. చెక్‌డ్యాం ఎత్తును పెంచితే నీటి నిల్వ ఉంటుంది. 1960లో నిర్మించిన షెట్టర్‌లు తుప్పుపట్టి పాడైపోయాయి. కొత్తషెట్టర్‌లను పెట్టించినట్లుయితే అప్పుడే నీరందేలా పంట పొలాలకు తూముల ద్వారా పోతాయన్నారు. శతాబ్దాల కాలంగా ఈ వాగును పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికి ఇంజనీర్‌లు నిర్లక్ష్యం చేయడం జరుగుతుందంటున్నారు. 5 గ్రామాల్లోని భూములు సాగునీరు రాకపోవడం, గౌరవరం వాగు ఎల్లప్పుడూ గోదావరి వలెనే జీవనదిగా ప్రవహిస్తుంది.

### -ఇంజనీర్ల నిర్లక్ష్యమే కారణం

భూములకు సాగునీరు పారకపోవడంతో గౌరవరం వాగుపై ప్రాజెక్టు నిర్మించలేదు. ఇంజనీర్‌ల నిర్లక్ష్యం బాబా ఉంది. ప్రాజెక్టు నిర్మించే ప్రదేశాన్ని కాగితం రూపంలో నివేదిక ఇస్తే కావాల్సిన పనులు మంజూరు చేయాల్సి ఉంది. ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ నుండి ఏఈ దాక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి నర్సాపురం సమీపంలో ప్రవహిస్తున్న గౌరవరం వాగుపై ప్రాజెక్టు నిర్మించి కొత్త షెట్టర్‌లను ఏర్పాటు చేస్తే బాగుంటుందంటున్నారు.